


19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 15 ఫిబ్రవరి 2026 పేజీలు 11


# సమస్యల పరిష్కారానికి కృషి





## ఎమ్మెల్యే వివేకానంద

నిజాంపేట్ మేజర్ న్యూస్ : డబుల్ బెడ్ రూమ్ హౌసింగ్ సొసైటీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఎమ్మెల్యే వివేకానంద పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సముదాయాల్లో నెలకొన్న సమస్యలపై నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు వీధిలైట్లు, తాగునీటి సరఫరా, భూగర్భ డ్రైనేజ్ వంటి మౌలిక వసతుల లోపాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వారి సమస్యలను సానుకూలంగా విన్న ఎమ్మెల్యే, సంబంధిత అధికారులతో చర్చించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు మిగతా 2లో

### గొప్ప సంఘ సంస్కర్త

# సేవాలాల్ మహరాజ్

## ఎమ్మెల్యే తలసాని



అమీర్ పేట,మేజర్ న్యూస్:బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ గొప్ప సంఘ సంస్కర్త అని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం ఎస్ఆర్ నగర్‌లోని బాపూనగర్ కమిటీ హాల్‌లో నిర్వహించిన సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవాలాల్ మహరాజ్ బోధించిన సత్యం, ధర్మం, అహింసా మార్గాలను అనుసరించడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. బంజారా సమాజం ఎదుర్కొంటున్న మూఢనమ్మకాలను పారద్రోలి, వారిని చైతన్యవంతులుగా చేయడంలో సేవాలాల్ మహరాజ్ పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. ?బంజారాల ఐక్యత కోసం, వారి అభ్యున్నతి కోసం సేవాలాల్ మహరాజ్ తన జీవితాన్ని అంకితం చేశారన్నారు.అడవి బిడ్డల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదని ఎమ్మెల్యే గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ వేడుకలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బాపూనగర్ అధ్యక్షుడు హరిసింగ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కూతురు నర్సింహ, కట్టా బలరాం, లక్ష్మి, రాణి కౌర్, వినోద్, పెద్ద సంఖ్యలో బంజారా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాధితులకు భరోసా.. 110 ఖాతాలు డీఫ్రీజ్

## ■ డీసీపీ సాయి మనోహర్ ■ సంతోషం వ్యక్తం చేసిన ఖాతాదారులు

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబర్ నేరాల దర్యాప్తులో భాగంగా బ్యాంక్ అకౌంట్ ఫ్రీజ్ అయిన ఖాతాదారులకు ఉపశమనం కల్పించేందుకు ఈరోజు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రత్యేక "డీ-ఫ్రీజ్ ఖాతాల మేళా"లో NOCలు అందజేశారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్ మాట్లాడుతూ.. నిజమైన ఖాతాదారుల సమస్యలను పరిష్కరించేందుకు, వారికి త్వరితగతిన న్యాయం చేసేందుకు ఈ ప్రత్యేక డీ-ఫ్రీజ్ ఖాతాల మేళాను నిర్వహించామన్నారు. ఈ మేళా సందర్భంగా చీజ్రా ద్వారా ఫ్రీజ్ చేసిన 110 బ్యాంక్ ఖాతాలను పరిశీలించి ఖాతాదారుల వివరాలు, లావాదేవీలపై సైబర్ క్రైమ్స్ పోలీసులు సవివరంగా ధృవీకరణ, విశ్లేషణ నిర్వహించామని తెలిపారు. నిజమైన ఖాతాదారులను గుర్తించి, చట్టపరమైన విధానాలు అనుసరించి వారి ఖాతాలను డీ-ఫ్రీజ్ చేశామన్నారు. ఖాతాదారులకు సురక్షిత బ్యాంకింగ్ విధానాలు, ఖాతాల దుర్వినియో గాన్ని నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అసలైన ఖాతాదారులకు ఉపశమనం లభించడంతో పాటు, సైబర్ నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సైబర్ మోసాల కేసుల్లో బాధితులు వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కు కాల్ చేయడం లేదా జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయాలన్నారు. ఈ ఫిర్యాదుల ఆధారంగా, మోసానికి సంబంధం ఉన్న అనుమానిత లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలను గుర్తించి, మోసపోయిన డబ్బు మరింత మళ్లించకుండా, బాధితుల నిధులను రక్షించేందుకు వెంటనే ఫ్రీజ్ చేస్తారన్నారు. ఈ దర్యాప్తు ప్రక్రియలో భాగంగా, మిగతా 2లో





# కృష్ణ గోపాల్ సేవా సమితి వారిచే అనాధ విద్యార్థులకు అల్పాహారం


## ఆలయంలో భక్తులకు ప్రసాద వితరణ





వనస్థలిపురం,మేజర్న్యూస్ఃకృష్ణ గోపాల్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో శనివారం అనాధ శరణాలయంలోని విధ్యార్ధులకు అల్పాహారం కార్యక్రమం, హనుమాన్ దేవాలయంలో భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. సమాజ హితం కోరుతు కృష్ణ గోపా సేవా సమితి ఆధ్వర్యంలో నిత్య సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని అందులో భాగంగానే శనివారం అనాధ శరణాలయంలో విధ్యార్ధులకు అల్పాహారం, హనుమాన్ దేవాలయంలో భ క్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. నేడు సమాజంలో ఎంతో మంది పేదలు, అనాధలు ఆహారం కోసం ఎదురు చూస్తున్నారని అలాంటి వారికి మానవులుగా మనం మనకు తోచిన విధంగా సహకారం అందించాలని, అందకు కృష్ణ గోపాల్ సేవా సమితి ఆసరాగా నిలుస్తుందని సేవా సమితి అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ తెలిపారు. చాలా మంది ఉన్నతులు పుట్టిన రోజులు, పెళ్లి రోజుల సందర్భంగా జల్సాలు చేస్తున్నారని సంబురాలతో పాటు పేదలకు తమ వంతు సేవలు అందిస్తే మానసిక, శారీరక సంతృప్తి కలుగుతుందన్నారు. పేదలు, అనాధలకు సేవ చేయడం కంటే గొప్ప అదృష్టం ఏముంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్, కార్యదర్శి సచిన్ అగర్వాల్, కోశాధికారి కుష్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్‌గుప్తా, ఈసి సభ్యులు సునీల్ దారాడే, సురేష్ దాష్లే, పాకా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ భారత కన్వీనర్‌గా యర్రం శ్రీరాంరెడ్డి నియామకం



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలో ప్రముఖ ప్రజాస్వామ్య రైతు సంస్థగా పేరొందిన భారతీయ కిసాన్ సంగతన్ (బీకేఎస్) దక్షిణ భారత కన్వీనర్‌గా యర్రం శ్రీరాం రెడ్డిని నియమించింది. రైతుల సమగ్ర అభివృద్ధి, స్వావలంబన, ప్రభుత్వ పథకాల అమలు బలోపేతం దిశగా ఈ నియామకం కీలక ంగా భావిస్తున్నారు. దక్షిణ భారత రాష్ట్రాలలో వ్యవసాయ నూతన సాంకేతికత, రైతు సంక్షేమం, ప్రభుత్వ పథకాల లబ్ధి రైతులకు చేరేలా సమన్వయం చేయడం తన ప్రధాన లక్ష్యమని శ్రీరాం రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట బీమా పథకాలు సమర్థంగా అమలు చేయడం, అన్ని పంటలకు కనీస మద్దతు ధరలు (ఏంఎస్ పి) హామీ ఇవ్వడం, సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేయడం, అప్పుల బారిన పడిన రైతులకు ఉపశమనం కల్పించడం వంటి అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతులు దేశానికి వెన్నెముక మాత్రమే కాక జీవనాడి అని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచిన బీకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కమ్ జాతీయ కన్వీనర్ యర్రం వెంకటరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పీఎం కిసాన్ సమాన్ నిధి, కిసాన్ క్రెడిట్ కార్డు వంటి ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రాంతాల చివరి రైతు వరకు చేరేలా కృషి చేస్తానని తెలిపారు.

# ఐటీ కారిడార్‌లో రోడ్ల విస్తరణకు కసరత్తు - అధికారుల సంయుక్త పరిశీలన






మాదాపూర్,మేజర్ న్యూస్ : ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించి, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడమే లక్ష్యంగా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో రోడ్డు విస్తరణ పనులపై దృష్టి సారించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కీలక మార్గాల్లో నెలకొన్న బాటిల్‌నెక్‌లను తొలగించి, రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు శనివారం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన ఐఏఎస్., జలమండలి అధికారి అశోక్ రెడ్డి ఐఏఎస్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ భోర్కడే హేమంత్ సహదేవరావు ఐఏఎస్, ట్రాఫిక్-1 డీసీపీ జె. రంజన్ రతన్ కుమార్‌తో పాటు టీజీఐఐసీ జోనల్ మేనేజర్ ఎం. కవిత వివిధ శాఖల ఉన్నతాధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యంగా మాదాపూర్ లెమన్ ట్రీ హోటల్ నుంచి సైబర్ టవర్స్ వరకు, అక్కడి నుంచి మెడికోవర్ ఆస్పత్రి వరకు ఉన్న రహదారులను అధికారులు పరిశీలించారు. మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గం చెరువు, నెక్టర్ గార్డెన్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సాఫీగా సాగకుండా అడ్డుపడుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. రహదారి వెడల్పునకు ఆటంకంగా ఉన్న ఆక్రమణలు, విద్యుత్ స్తంభాలు, నీటి పైప్‌లైన్ల వంటి యుటిలిటీల మార్పుపై ఆయా శాఖల మధ్య సమన్వయం ఉండాలని అధికారులు ఆదేశించారు. పనులు జరిగే సమయంలో వాహనదారులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ విస్తరణ పనుల ద్వారా ఐటీ కారిడార్‌లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటమే కాకుండా, ప్రయాణికుల భద్రత కూడా పెరిగిందని అధికారులు వెల్లడించారు.

# మై చోట స్కూల్ తొలి వార్షికోత్సవ వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ ప్రగతి నగర్‌లోని మై చోట స్కూల్ మొదటి వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ ప్రణయ్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుభవం కలిగిన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు మంచి విద్య అందిస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటలలో, పాఠశాల కార్యకలాపాలలో క్రమశిక్షణతో ముందుకు వెళ్లి భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ బ్రహ్మానంద్ చౌదరి, రేణుక, ఉపాధ్యాయ బృందం, స్థానిక నాయకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఓసిల మహా ధర్నాకు మద్దతివ్వండి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పార్లమెంట్ సభ్యుడు, మాజీ మంత్రి ఈటల రాజేందర్ కు ఓసీల మహా ధర్నా ఆహ్వాన పత్రం అందించిన ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు. శనివారం ఈ సందర్భంగా ఆయన మద్దతు కోరారు. ఓసి ల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఈ నెల 23 న ఢిల్లీలో జాతీయ స్థాయి ఓసి ల మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు ఎంపీకి తెలిపారు. ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరారు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే ఈ ధర్నాకు పార్టీలకతీతంగా దేశవ్యాప్తంగా ఉన్న ఓసీలు తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐకాస రాష్ట్ర నాయకులు గౌతం రెడ్డి, సమ్మిరెడ్డి,సంపత్ రావు, రమణయ్య, బుచ్చి రెడ్డి, ఉపేందర్, చంద్ర గుప్త తదితరులు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారానికి కృషి

**మొదటిపేజీ తరువాయి...**

కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పథకాన్ని అమలు చేశారని గుర్తు చేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో నివసిస్తున్న నిరుపేదలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు తన సహకారం ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, రాఘవేంద్రరావు, పెద్దిరెడ్డి సుజాత, ఆగం రాజు, బొర్రా దేవి చందు ముదిరాజ్, మాజీ కో-ఆప్షన్ సభ్యురాలు చంద్రగిరి జ్యోతి సతీష్, సీనియర్ నాయకులు సాంబశివరెడ్డి, మేకల మధుసూదన్, దుసకంటి వెంకటేష్, ప్రదీప్, అజయ్ చౌదరి, బిక్షపతి, కాదరయ్య, బొబ్బ శ్రీనివాస్, జశ్వంత్, విద్యాసాగర్, మహిళా నాయకులు లలిత, అలాగే టూ బీహెచ్కే హౌసింగ్ సొసైటీ నిజాంపేట్ ప్రెసిడెంట్ తల్లారి రాము, వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్ నాయక్, టూ బీహెచ్కే హౌసింగ్ సొసైటీ బాచుపల్లి చైర్పర్సన్ మొహమ్మద్ ఫర్జానా సలీం, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు భరోసా.. 110 ఖాతాలు డీఫ్రీజ్




**మొదటిపేజీ తరువాయి...** కొన్ని బ్యాంక్ ఖాతా లావాదేవీల సంబంధాల కారణంగా ముందస్తు చర్యగా ఫ్రీజ్ చేసినప్పటికీ, ఆ ఖాతాదారులు నేరుగా మోసాలకు సంబంధం లేని వ్యక్తులని గుర్తించామని తెలిపారు. ఎన్‌ఓసిష అందుకున్న ఖాతాదారులు సంతోషం వ్యక్తం చేశారు.

సైబరాబాద్ పోలీసులు ప్రజలకు ఈ క్రింది సూచనలు చేస్తున్నారు : • సైబర్ మోసం జరిగిన వెంటనే 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి. • https://www.cybercrime.gov.in పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలి.• బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీలు లేదా వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దు.• అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లు లేదా ఆన్‌లైన్ ఆఫర్లపై జాగ్రత్తగా ఉండాలి. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్స్ ఏసీపీ రవీందర్ రెడ్డి, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్లు విజయ్ కుమార్, శివప్రసాద్, దుర్గా రామలింగ ప్రసాద్, రామిరెడ్డి, రాఘవేందర్, మధు, సైబర్ క్రైమ్స్ సబ్ ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ మొట్ట మొదటిసారిగా శంషాబాద్ ఏయిర్ పోర్ట్‌లోనిపోలీస్ ఆవుట్ పోస్ట్‌ను శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా స్టేషన్‌లోని జనరల్ డైరీని,రిసెప్షన్ రిజిస్టర్లను,పెండింగ్‌లో ఉన్న పిటిషన్లు,విచారణ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆవుట్ పోస్ట్ స్టేషన్ పనితీరును సమీక్షించిన నగర పోలీస్ కమీషనర్ అనంతరం సమర్థను,సమన్వయాన్ని పెంచేందుకు కృషి చేయాలని స్టేషన్ సిబ్బందికిక పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. బాధితులనుంచి వచ్చే ప్రతి పిటిషన్‌పై విచారణాధికారులు సమగ్ర నివేదికలు రూపొందించి,ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా త్వరితగతిన పరిష్కరించి బాధితులకు సత్వరమే తగిన న్యాయం చేయాలన్నారు. ఇతర రాష్ట్రాలకు సంబంధించిన కేసుల్లో వేగంగా స్పందించాలని, దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని విమానాశ్రయాల ఎస్.హెచ్.ఓ.ల తాజా సంప్రదింపు వివరాలను స్టేషన్‌లో అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. మాదక ద్రవ్యాల సరఫరా,సంబంధిత నేరాలను అరికట్టేందుకు నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, పక్కా సమాచారంతో నిందితులను పట్టుకోవాలని ఆయన ఆదేశించారు. విమానాశ్రయాల్లో మద్యం మత్తులో హల్‌చల్ సృష్టించేవారు,మహిళా ప్రయాణికులపట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,ప్రయాణికుల భద్రత,క్రమశిక్షణపై పూర్తి దృష్టిని కేంద్రీకరించాలన్నారు. అసభ్యకరంగా ప్రవర్తించే వారిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టేందుకు బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (బిసిఏఎస్)అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలన్నారు. విమానాశ్రయానికి వచ్చే ప్రయాణికులకు అవసరమైన సహాయం అందించేందుకు అరైవల్ ఏరియాలో ప్రత్యేకగా "పోలీస్ హెల్ప్ డెస్క్"ను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. విమానాశ్రయ పరిసరాల్లో నేరాలను అదుపు చేసేందుకు,అంతర్‌రాష్ట్ర దొంగలు,పాత నేరస్థుల పూర్తి సమాచారంతోపాటు డేటా బేస్‌ను ఏప్పటికప్పుడు ఆప్‌డేట్ చేయాలని అన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో శంషాబాద్ జోన్ డి.సి.పి. బి. రాజేష్, ఏ.సి.పి. శ్రీకాంత్ గౌడ్,ఇన్‌స్పెక్టర్ కనకయ్య,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ : బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

### బంజారాల జీవన ప్రమాణాలను పెంచిన దేవుడని బెల్లయ్య నాయక్ వెల్లడి



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాల్లో భాగంగా రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్పీఆర్‌హిల్స్‌లోగల శ్రీశ్రీశ్రీ మెర్యామా యాడి సత్‌గురు సేవాలాల్ మమారాజ్ దేవాలయంలో శనివారం జరిగిన 9వ విగ్రహా ప్రతిష్ట వార్షికోత్సవంలో రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మెన్ నిరంజన్, తెలంగాణ షెడ్యూల్ తెగల ఆర్థిక సహాకార సంస్థ (ట్రైకార్) చైర్మెన్ బెల్లయ్య నాయక్ తేజావత్ ముఖ్యఅతిథులుగా పాల్గొని సేవాలాల్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ సమాజిక సంస్కర్త, అహింసావాదంతో ఆనాడు ఆయన చేసిన కృషి ఫలితంగా సేవాలాల్ నేడు బంజారా సమాజానికి ఆరాధ్యదైవంగా వెలుగొందుతున్నారని తెలిపారు. బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ మద్యం, జూదం లాంటి చెడు వ్యసనాల నుండి ప్రజలను చైతన్యపరుచడంతో పాటు వారిని మంచి మార్గంలో నడిపిన సేవాలాల్ బంజారాల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. సేవాలాల్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి బంజారా సమాజంపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న గౌరవాన్ని వ్యక్త పరచడం ఆనందంగా ఉందని బెల్లయ్య నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు రమేష్ నాయక్, రాజు నాయక్, శంకర్ నాయక్, నందు నాయక్, రవి రాథోడ్, వడ్డెరి సంఘం గన్ను దెబ్బ అధ్యక్ష్యులు ఎత్తరి అంతయ్య, స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.



# ఘనంగా పెట్‌ఫోక్ "పా-వాలెంటైన్ డే" పెంపుడు జంతువులతో తమ బంధాన్ని చాటిన యజమానులు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : "పా-వాలెంటైన్ డే" వేడుకను కొంపల్లిలో పెంపుడు కుక్కలతో కలిసి అత్యంత ఉత్సాహ భరితంగా నిర్వహించారు. ఫిబ్రవరి 14 వాలెంటైన్స్ డే అని ఈ రోజు పెంపుడు కుక్కలను ప్రేమగా చూసే కుటుంబ సభ్యుల కోసం పెట్ ఫోల్క్ ( ) సంస్థ ఏర్పాటు చేసిందని నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకలో పెట్ పేరెంట్స్ మరియు వారి ముద్దైన పెంపుడు జంతువులు కలిసి వాలెంటైన్ డే ప్రత్యేక అనుభూతిని ఆస్వాదించారు. తద్వారాపెట్ ప్యాంపరింగ్ ఈవెంట్‌కు అద్భుతమైన స్పందన లభించింది. సరదా కార్యక్రమాలు, ఇంటరాక్టివ్ గేమ్స్ మరియు ప్రత్యేక గ్రూమింగ్ సెషన్లలో పాల్గొనడానికి ఎంతో ఉత్సాహం కనబరిచారు. ఈ వేడుకలో ముఖ్య ఆకర్షణగా ఉచిత పెట్ హెల్త్ చెక్-అప్ నిర్వహించారు. ఇందులో నిపుణుల సూచనలు అందించి పెంపుడు జంతువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. వాలెంటైన్ థీమ్ ఫోటో షెషన్ ఈ వేడుకకు మరింత ఆకర్షణను జోడించింది. ఆ ప్రాంగణం ఇది పెంపుడు జంతువులు మరియు వారి యజమానుల మధ్య ఉన్న నిస్వార్థ ప్రేమను ప్రతిబింబించింది. ఈ కార్యక్రమం స్మరణీయంగా ముగిసి, పెట్ ప్రేమికుల సమాజంలో బంధాన్ని మరింత బలపరుస్తూ, పెట్ వెల్‌నెస్ మరియు ఆనందభరిత అనుభవాల పట్ల పెట్‌ఫోక్ నిబద్ధతను మరొకసారి చాటిచెప్పింది.

# పంచశీల స్కూల్‌లో మహా శివరాత్రి వేడుకలు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మూసాపేటలోని పంచశీల స్కూల్‌లో మహా శివరాత్రి సందర్భంగా శనివారం ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శివపార్వతుల వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల కారెస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్ మాట్లాడుతూ, భారతీయ సాంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడం విద్యాసంస్థల బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సిసి కెమెరాల ప్రారంభం.. ప్రజల భద్రతకు పెద్ద పీట వేస్తామన్న ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: లలితా నగర్ కాలనీ లో విబ్సన్ ఫార్మా మేనేజింగ్ డైరెక్టర్ సుంకు రామచందర్ తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ శనివారం ప్రారంభించారు. కాలనీ వాసుల అభ్యర్థన మేరకు దాదాపు రూ.మూడు లక్షల ఖర్చుతో పద్మారావు గౌడ్ సూచనలకు అనుగుణంగా సుంకు రామచందర్ ఈ కెమెరాలను ప్రజాప్రయోజనార్థం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ప్రజల భద్రతకు, శాంతి భద్రతల పరిరక్షణకు అధిక ప్రాముఖ్యతను కల్పి స్తామని తెలిపారు. తన సొంత ఖర్చుతో కాలనీకి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన సుంకు రామ చందర్ ను పద్మారావు గౌడ్ అభినందించారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మధుసూదన్ రావు, నేతలు నరేందర్, రత్న శేఖర్, తదితరులతో పాటు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడుతాం

### బౌద్ధనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సాయి ప్రసాద్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ప్రజా సమస్యలపై పోరాడుతామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిధులతో బౌద్ధనగర్ డివిజన్‌ను అభివృద్ధి పదంలో ముందు ఉంచుతామని, గతంలో స్వరూప గౌడ్ కార్పొరేటర్ గా ఉన్న సమయంలో బౌద్ధనగర్ డివిజన్ 25 కోట్లతో అభివృద్ధి పథంలో ముందు ఉంచామని డివిజన్ బిజెపి అధ్యక్షుడు సాయిప్రసాద్ గౌడ్ అన్నారు. ఈ రోజు సంజీవపురం అశోక్ నగర్ పార్సిగుట్ట పుల్లయ్య బావి బస్తీలలో పాదయాత్ర నిర్వహించి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకొని సంజీవపురంలోని 11-3-664/238/ఎ/17 వద్ద గత కొన్ని నెలలుగా మంచినీటి సరఫరా సరిగా లేదని స్థానిక మహిళలు తెలపడం జరిగిందని సాయి ప్రసాద్ గౌడ్ తెలిపారు. అనంతరం బస్తీ వాసులతో కలిసి శ్రీనివాస్ నగర్ జలమండలి కార్యాలయానికి వెళ్లి సమస్యను ఏ.ఈ. ప్రియాంక కు విన్నవించగా ఈ యొక్క ప్రాంతంలో నూతనంగా వాలు నిర్మించి నీటి క్రమబద్ధీకరణ చేసి సమస్య తొలగిస్తామని తెలపడం జరిగిందని సాయి ప్రసాద్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో జయంత్, దీపక్, రూప్ సాయి, రోహిత్, ప్రశాంత్, మహేష్, బస్తీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: KUKATPALLY**
O.S. No. 302 of 2025
Between:
Manjula Yallamanchiliand Others
...Plaintiffs
AND
1] The Dy Commissioner G.H.M.C
2] All Concerned
3] The M.RO Serilingampally Mandal
...Defendants
To,
All Concerned
The General Public are hereby informed that Mrs Manjula Yalamanchili and 2 others have filed the suit seeking declaration as legal heirs of Late Sri Rajasekhar Yalamanchiliand consequently entitled to succeed to the Suit Schedule Property (mentioned hereinbelow) as his legal heirs. If any member of the general public has any objection with respect to the grant of such declaration, they are required to appear in person or through a duly appointed advocate before the Hon'ble Senior Civil Judge, Ranga Reddy District at Kukatpally on24-03-2026 at 10:30 AM and place their objections, if any. In absence thereof, the court shall proceed to decide the matter based on the material available on record.
SCHEDULE OF PROPERTY
All that property being Flat No. 302 admeasuring 1950 sft in Third Floor of the residential complex known as "ACTIVE HILL RESIDE", on Plot Nos 67, 68 and 69, situated at Gachibowli Village, Serilingampally, Ranga Reddy District and bounded as follows: North: Open to Sky, South:Open to Sky,East: Open to Sky, West: Corridor
//ISSUED UNDER ORDER OF THE COURT//
Sd/- **ASHISH KALE,** Advocate
Flat no.502, Lake Melody Apartment, Rajbhavan Road, Somajiguda, Hyderabad.

# రక్త దానం మరొకరికి ప్రాణదానం

● ఆరోగ్య వంతులైన ప్రతి ఒక్కరు 6 నెలలకొకసారి రక్త దానం చేయాలి ● చిత్రా లే అవుట్ అసోసియేషన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్
● సహజ మరణం పొందిన ప్రతి ఒక్కరు నేత్ర దానం చే యవచ్చు ● రాష్ట్ర శరీర అవయవ దానం సంఘం గౌరవాధ్యక్షులు యస్. రామచంద్రరావు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃగత 2019 ఫిబ్రవరి 14న పుల్వామా లో శత్రు మూకల దాడిలో అమరులైన భారత సైనికుల స్మారకార్థం శనివారం ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని చిత్రా లే అవుట్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించారు. యూత్ ఫర్ సేవ ఆర్గనైజేషన్ వారి సహకారంతో జరిగిన రక్తదాన శిబిరంలో యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో త్రివిధ దళాలకు చెందిన మాజీ సైనికులు, యూత్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొని పుల్వామా అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పెండ్యాల నగేష్ మాట్లాడుతూ ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉండిరక్తం కావాలంటే మనం రక్త దానానికి ముందుకు రావాలన్నారు. రక్తదానం చేస్తే శక్తి కోల్పోతామేమో అనే భయం ఉంటుందని, కానీ ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు ఆరు నెలలకు ఒక సారి రక్తదానం చేయాలని ఆయన సూచించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర శరీర అవయవ దానం సంఘం గౌరవాధ్యక్షులు యస్. రామచంద్రరావు మాట్లాడుతూ సహజ మరణం చెందిన ప్రతి ఒక్కరు నేత్ర దానం చేయడం మంచిదని, మన కళ్ల జీవిత కాలం రెండు సంవత్సరాల పైనే అంత విలువైన మన కళ్లను మనతో పాటు బూడిద చేయకూడదని, నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు వెలుగును ప్రసాదించవచ్చని వివరించారు. మనం మన కోసం జీవించడంలో ఆనందం కన్నా పరుల కోసం జీవించడంలో మున్న ఆనందం తృప్తి ఎంతో గొప్పదన్నారు. ఈ బిజీ లైఫ్‌లో పక్క వారి కోసం ఆలోచించే తీరికెక్కడండీ అనకుండా చేయాలన్న సంకల్పం ఉంటే సమయం దానంతట అదే వస్తుందన్నారు. ఆశయం, సంకల్పం ఉండాలే కానీ మనం దేనినైనా చేయగలుగుతామని రామచంద్రరావు వెల్లడించారు. అవయవ దానానికి కూడా ముందుకు రావాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. అవయవాల కోసం ఎదురు చూసే వారు వేలల్లో, లక్షల్లో ఉంటే అవయవ దాతలు వందల్లో , పదుల్లో ఉన్నారని అవయవదానమంటే చనిపోయిన వెంటనే శరీరాన్ని తీసుకెళ్లి కోసేస్తారేమో అని, అవయవాలు తీసేస్తారేమో అనే అనుమానాలు ఉన్నాయని, అలాంటి భయాలుఅవసరం లేకుండా అవయవదానానికి, నేత్ర దానానికి, రక్తదానానికి ముందుకు రావాలని రామచంద్రరావు ఆకాంక్షించారు. చనిపోయిన తర్వాత మన శరీరం కాలి బూడిద చేయడం కంటే వైద్య విద్యార్థులకు ఒక విజ్ఞాన గ్రంథంగా ఉపయోగపడాలని, ఆ పవిత్రకార్యమే శరీరదానం అన్నారు. నేటి సమాజంలో అత్యంత విలువైన రక్తదానం, నేత్ర దానం, విద్యాదానం, అవయవదానం, శరీర దానం ముఖ్యమైనవిగా ప్రతి ఒక్కరు భావించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెటర్నిటి హాస్పిటల్ సుల్తాన్‌బజార్ వైద్యులు, వారి సిబ్బంది, చిత్రా లే అవుట్ ప్రధాన కార్యదర్శి గణేష్, గౌరవ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# డీడీఏ గ్రీన్ ఎక్స్‌పో 2026ను ప్రారంభించిన లెఫ్టినెంట్ గవర్నర్




హైదరాబాద్, 14 ఫిబ్రవరి 2026 : స్థిరమైన పట్టణ అభివృద్ధి తదుపరి దశను రూపుదిద్దుతూ, గ్రీన్ ఢిల్లీ పట్ల తన కట్టుబాటును వ్యక్తపరుస్తూ ఢిల్లీ గౌరవ లెఫ్టినెంట్ గవర్నర్ వీ.కే. సక్సేనా ఈరోజు జాతీయ రాజధానిలోని బాన్సేరా వద్ద తొలి డీడీఏ గ్రీన్ ఎక్స్‌పోను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఈ ఎక్స్‌పో ఢిల్లీకి మరింత పచ్చగా, ఆరోగ్యకరంగా, ఆశాజనకంగా ఉండే భవిష్యత్తు పట్ల పునరుద్ఘాటిస్తుంది" అన్నారు. ఈ ఎక్స్‌పో కేవలం సమావేశాలు, ప్రదర్శనలకే పరిమితం కాదని, ప్రజల సంబంధించినదిఅని ఆయన అన్నారు . "తమ ఇళ్ల బయట చిన్న పచ్చటి ప్రదేశాలను పెంచే, తమ పిల్లలకు స్థానిక పక్షుల గురించి బోధించే, మొక్కలు నాటి వాటిని సంరక్షించే వేలాది ఢిల్లీ వాసులే పర్యావరణ నిజమైన హీరోలు" అని అన్నారు. డీడీఏ ఉపాధ్యక్షుడు ఎన్. సరవణ కుమార్ మాట్లాడుతూ, ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ పాత్రను సాధారణంగా మాస్టర్ ప్లానర్, అభివృద్ధిదారు నియంత్రణ సంస్థగా మాత్రమే చూస్తారని అన్నారు. అయితే, ఈ బాధ్యతలతో పాటు డీడీఏకు ఢిల్లీ పర్యావరణ పరిరక్షకుడిగా కూడా ఒక ముఖ్యమైన బాధ్యత ఉందని తెలిపారు. ఈ ఎక్స్‌పో పట్టణ ఆహార వలయాకారత, అభివృద్ధి పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యత, అలాగే జూ= మరియు పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యాలు వంటి గ్రీన్ మౌలిక సదుపాయాల కోసం విస్తరించగల ఆర్థిక నమూనాలపై దృష్టి సారిస్తుందని అన్నారు .

# క్యాన్సర్ హాస్పిటల్‌లో పీడియాట్రిక్ అంకాలజీ వర్క్‌షాప్



హైదరాబాద్, 14 ఫిబ్రవరి 2026 న. అంతర్జాతీయ చిన్నపిల్లల క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా, హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ �c రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ లో నేషనల్ ట్రైనింగ్ ప్రాజెక్ట్ ఇన్ ప్రాక్టికల్ పీడియాట్రిక్ ఆంకాలజీ వర్క్‌షాప్ శనివారం నిర్వహించబడింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఈఓ డాక్టర్ కె. కృష్ణయ్య , డాక్టర్ సెంథిల్ జె. రాజప్ప (చీఫ్ , మెడికల్ ఆంకాలజీ), డాక్టర్ వీరేంద్ర పాటిల్ (ఆర్గనైజింగ్ సెక్రటరీ c ఇన్-చార్జ్, పీడియాట్రిక్ ఆంకాలజీ టీం), డాక్టర్ కల్పన రఘునాథ్ (అసోసియేట్ డైరెక్టర్ - అకాడెమిక్స్,), డాక్టర్ కె. ఫణి కోటేశ్వరరావు (మెడికల్ సూపరింటెండెంట్,), డాక్టర్ ఎంవిటి కృష్ణ మోహన్ (కన్సల్టెంట్, మెడికల్ ఆంకాలజీ), దేశం నలుమూలల నుండి వచ్చిన అధ్యాపకులు మరియు ప్రతినిధులు పాల్గొన్నారు.

## కులాంతర, మతాంతర వివాహితులను "ఆదర్శభారతీయులు"గా గుర్తించాలి!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ప్రేమికుల రోజున కుల, మతాంతర దంపతులకు అభినందనసభ సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో అత్యంత ఘనంగా జరిగింది ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం ప్రిన్సిపల్ సి.కాశీం మాట్లాడుతూ కులాంతర మతాంతర వివాహాల పరిరక్షణకు ఒక సమగ్రమైన చట్టం ప్రభుత్వపరంగా తీసుకురావాలని కుల దురహంకారాచ్యులకు పాల్పడిన వారిని ఫాస్ట్ ట్రాక్ ఓట్లు ద్వారా విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు కుల సమస్యను పాఠ్యాంశాల్లో చేర్చి కుల నిర్మూలన మార్గాలను ప్రతి ప్రార్థించారు సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎస్ వినయ్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు ఫిబ్రవరి 14న లోకమంతా ప్రేమను ఒక పూల గుచ్ఛంగానో గ్రీటింగ్ కార్డుగాను చూస్తుందేమో కానీ మేము కేంద్రం ప్రేమంటే సామాజిక సాంస్కృతిపై ఒక యుద్ధంగా చూస్తున్నామన్నారు.కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి కార్యదర్శి స్కైలాబ్ బాబు అద్యక్షత వహించారు తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు స్వాగతించారు గుత్తా జ్యోత్స్న మానవ వికాస సమితి అధ్యక్షుడు సాంబశివరావు వందలాది ఆదర్శ దంపతులకు అభినందనలు తెలిపారు అందరికీ చేనేత కండువాలు కప్పి అభినందనలు తెలిపారు

## జవాన్లకు బిజెపి నేతలు ఘన నివాళి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పుల్వామా దాడిలో అమరులైన వీర జవానులకు బిజెపి నేతలు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. శనివారం హిమాయత్ నగర్ డివిజన్ లో బిజెపి డివిజన్ అధ్యక్షురాలు మాధవి ఆధ్వర్యంలో వై జంక్షన్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, ఫిబ్రవరి 14 భారతీయులకు దుర్దినంగా అభివర్ణించారు. జవాన్ల త్యాగం భరతమాత చరిత్ర పుటల్లో శాశ్వతంగా నిలిచి ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ దేశం కోసం, ధర్మం కోసం పాటుపడేందుకు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ అన్ని విభాగాల రాష్ట్ర, జిల్లా నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## వినతి



ముషీరాబాద్ మెజర్ న్యూస్ : జిహెచ్‌ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ను కలిసిన తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగి జేసి నాయకుడు డీ.సలీమ్ చిక్కడపల్లి సిటీ సెంటర్ లైబ్రరీలో ఇందిరమ్మ అల్పాహార క్యాంటీన్ ను ఏర్పాటు చేయాలని డిప్యూటీ మేయర్ కు వినతి పత్రం అందజేశారు డిప్యూటీ మేయర్ గారు వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి ఒక వారం రోజుల్లో చిక్కడపల్లి సిటీ సెంటర్ లైబ్రరీలో ఇందిరమ్మ అల్పాహార క్యాంటీన్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ నాయకులు డి .సలీమ్, రవి ,యం.మధు,అశోక్, శ్రీధర్ కె.ప్రసాద్, వి.శ్రీను తదితరులు పాల్గొన్నారు

## బైరామల్‌గూడ ఫ్లై ఓవర్‌కు మహాత్మా జ్యోతి బా పూలే పేరు పెట్టాలి

తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎల్బీనగర్ ఇన్‌చార్జ్ బొంగు వెంకటేష్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ః మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిభాయి పూలే సంఘ సంస్కరణలు ఆనాడే దేశంలో విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని చెప్పినటువంటి మహానుభావులని, ఆయనకు భారత రత్న ఇవ్వాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ బొంగు వెంకటేష్‌గౌడ్ అన్నారు. శనివారం బైరామల్‌గూడ ఫ్లై ఓవర్‌కు మహాత్మా జ్యోతి బా పూలే పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా భవన్‌కు మహాత్మా జ్యోతిబా పూలే పేరు పెట్టారని, ఎల్బీనగర్‌లో బిసి సమాజం బలంగా ఉందని, అందుకోసం బైరామల్‌గూడ ఫ్లై ఓవర్‌కు జ్యోతి బా పూలే పేరు పెట్టాలన్నారు. బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డి సామాజిక వర్గం కావడం మూలంగా బైరామల్‌గూడ ఫ్లై ఓవర్‌కు దివంగత వంగ మధుసూదన్‌రెడ్డి పేరు పెట్టారని, దానికి సుధీర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి లు సహకరించారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ యువజన సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్, హైదరాబాద్ ఇన్‌చార్జ్ భావన, మేడ్చల్ మాల్కాజ్‌గిరి యువజన సంఘం అధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పాకాల నర్సింహ్మా, సింగం అరుణ్, ఎన్టీఆర్‌నగర్ అధ్యక్షులు సంపత్‌ప్రసాద్, కొత్తపేట డివిజన్ అధ్యక్షులు స్వామి ముదిరాజ్, నారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధిలో సైన్స్, టెక్నాలజీ, డేటా, ఇన్నోవేషన్, మ్యాథమెటికల్ థింకింగ్ కీలక పాత్ర

## కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 14 : దేశ అభివృద్ధిలో సైన్స్, టెక్నాలజీ, డేటా, ఇన్నొవేషన్, మ్యాథమెటికల్ థింకింగ్ కీలక పాత్ర పోషిస్తున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. స్మార్ట్ జీనియస్ గ్లోబల్ లెవల్ అబాకస్, వేదిక్ మ్యాథ్స్, హ్యాండ్ రైటింగ్ అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమం శనివారం రవీంద్రభారతిలో నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థుల అవార్డ్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచం నలుమూలల నుంచి 10 వేల మందికి పైగా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడం సంతోషంగా ఉందన్నారు. ఈ తరహా పోటీలు విద్యార్థుల్లో గణిత సామర్థ్యం, నైపుణ్యాన్ని పరిశీలించడానికి మాత్రమే కాకుండా విద్యార్థులలో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసంతో పాటు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఆలోచించే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. 5 నిమిషాల్లో 35 నుంచి 70 గణితంలో ఉండే సమస్యలను విద్యార్థులు పరిష్కరిస్తున్నారని తెలిసి ఆశ్చర్యపోయానని ఆయన చెప్పారు. అబ్దుల్ కలాంకు గణితంపై ఉన్న ఆసక్తి, క్రమశిక్షణ, ఉన్నత లక్ష్య సాధనపై చేసిన మార్గదర్శకత స్ఫూర్తితో అవార్డులు ఇవ్వడం గర్వకారణం అని పేర్కొన్నారు. గణితం అధ్యయనం ఉన్నతమైన ఆలోచనను పెంపొందించి, మనస్సును దృఢపరుస్తుందన్నారు. ప్రాచీన కాలం నుంచే దేశం గణిత శాస్త్రంలో ప్రపంచానికి మార్గదర్శకత్వం వహించిందన్నారు . ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, గణితం (స్టెమ్) విద్యకు దేశ వ్యాప్తంగా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. 2026లో ఇండియాఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుందని తెలిపారు. సంస్థ ఫౌండర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుండి సుమారు 12వేల మంది పిల్లలు ఈ పోటీలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి, సమగ్ర శిక్ష అభియాన్ జాయింట్ డైరెక్టర్ బి. వెంకటనర్సమ్మ, విశ్రాంత జేఎన్టీయూ రిజిస్ట్రార్ హుస్సేన్, ఒరాకిల్ ఇండియా సీనియర్ డైరెక్టర్ ఎం. రాజమోహన్, స్మార్ట్ జీనియస్ ఫౌండర్ రాజ్యలక్ష్మి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పుల్వామా దాడిలో వీరమరణం పొందిన జవాన్లకు శ్రద్ధాంజలి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భారత చరిత్ర పుటల్లో దుర్దినంగా నిలిచిన ఫిబ్రవరి 14 మరువరానిదని డిస్టిక్ చైర్మన్ లైన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320డి , లైన్స్ క్లబ్ ఆఫ్ సమర్పన్ లయన్ ప్రేమ్చంద్ మునోత్ జైన్ అన్నారు. శనివారం తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో లాల్ దర్వాజాలోని ఇందిరా విద్యా నికేతన్ ఉన్నత పాఠశాలలో పుల్వామా దాడిలో వీర మరణం పొందిన జవాన్ల శ్రద్ధాంజలి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. దేశం పట్ల వీర జవాన్లు అచంచలమైన విశ్వాసాన్ని కనబరిచారని వారి త్యాగాలను భవిష్యత్తు తరాలు గుర్తించుకోవాలని అన్నారు. పాతబస్తీ విద్యావేత్త రిటైర్డ్ ఉద్యోగి సుభాష్ జైన్ మాట్లాడుతూ , పాకిస్తానీ ఉగ్రవాదుల దాడిలో వీర మరణం పొందిన 40 మంది వీర జవాన్ల సేవలను దేశ ప్రజలు ఎన్నటికీ మరవరని తెలిపారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు, యువకుల్లో దేశభక్తి భావన పెంపదించేందుకు అమరులైన జవాన్లను స్మరించుకుంటూ ప్రతిసారి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు గోపిశెట్టి ప్రమోద్, తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ బి వై శ్రీకాంత్, కాంగ్రెస్ ఓబీసీ సెల్ గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు కాశముని శ్యామ్ రావు ముదిరాజ్,యోగా ట్రైనర్




సంగనబోయిన రామకృష్ణ శాస్త్రి, పాతబస్తీ సామాజిక కార్యకర్త సూర్యకాంత్, ఇందిరా విద్యానికేతన్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఆనంద్ కుమార్, ఆల్ ఇండియా రేడియో రిటైర్డ్ టెక్నికల్ ఆఫీసర్ నరేందర్ రెడ్డి, సంస్థ కోఆర్డినేటర్లు బిచ్చుకారి సూర్య, జి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు అంతకుముందు లాల్ దర్వాజా నుండి నెహ్రూ విగ్రహం వరకు విద్యార్థులు, సంఘసేవకులు యువకులు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జాతీయ జెండాలను చేతబట్టి భారీ ర్యాలీ నిర్వహించారు. అమరులైన వీర జవాన్లకు కొవ్వొత్తులు వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు.

# దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలు వెలకట్టలేనివి పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ

## బ్లాక్ డే సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహణ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిలో అమరులైన 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లను స్మరించుకుంటూ యువ ఫర్ తెలంగాణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఎ.ఎస్. రాజు నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమాన్ని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.

ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ రక్తదాన శిబిరం నిర్వహించడం వారికి ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. రక్తదానం ద్వారా నిండు ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. యువ ఫర్ తెలంగాణ ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ గవ్వల భారత్ కుమార్, హైదరాబాద్ కన్వీనర్ రుద్ర అభిరామ్ గౌడ్, కో-కన్వీనర్ శివ గౌడ్ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించారు. రక్తదానం చేసిన దాతలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సంజీవ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, గోపాల్, శివరాజ్ గౌడ్, గుడ్ల శ్రీనివాస్, పోశెట్టి గౌడ్, అగ్రవాసు, దాతి రమేష్, నిరంజన్, సూరిబాబు, నవాజ్, లింగం, సుధాకర్, నాగరాజు, మహేష్, ఖలీమ్, రవీందర్, హనుమంతు, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించి గెలిపించిన రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు

## ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జావేద్ లతీఫ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ ఎన్నికల్లో అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని ఆదరించి గెలిపించిన రాష్ట్ర ప్రజలకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జావేద్ లతీఫ్ ధన్యవాదాలు తెలిపారు. విజయం సాధించిన ఏ.ఐ.ఎఫ్.బి కౌన్సిలర్, కార్పొరేటర్ అభ్యర్థులతోపాటు అన్ని పార్టీల అభ్యర్థులకు హృదయపూర్వక అభినందనలు చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుని మున్సిపల్ పాలనలో భాగమవుతున్న ఏ.ఐ.ఎఫ్.బి అభ్యర్థులకు ఇది గొప్ప బాధ్యత అని గుర్తు చేసారు. నేత సుభాష్ చంద్ర బోస్ ఆశయాలకు అనుగుణంగా సామజిక బాధ్యతలో భాగంగా గెలిచిన ఏ.ఐ.ఎఫ్.బి అభ్యర్థులు తమ తమ మున్సిపాలిటీలలో, కార్పొరేషన్ లలో పరిశుభ్రమైన తాగునీటి, భూగర్భ డ్రైనేజీ, మరుగుదొడ్ల నిర్మాణం, వ్యర్థ నిర్వహణ, కాలుష్య నియంత్రణ, వీధి దీపాలు, పేదలకు గృహాలు కేటాయింపు వంటి స్థానిక సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టి ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన తెలంగాణను నిర్మించడానికి కృషి చేయాలనీ కోరారు. స్వచ్ఛ భారత్ అభియాన్ లో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలుపవలసిన బాధ్యత మనందరిపై ఉందని జావేద్ లతీఫ్ అన్నారు.

# గౌతమ్ ఫ్యామిలీ ఫియెస్టా ఐక్యత, ఆనందోత్సవం

## గౌతమ్ ఫ్యామిలీ ఫియెస్టా



హైదరాబాద్, మేజర్ న్యూస్ :14 ఫిబ్రవరి 2026న ఎంతో ఉత్సాహంగా మరియు ఆనందంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పిల్లల విద్యాభివృద్ధిలో కుటుంబ సభ్యుల పాత్ర ఎంత ముఖ్యమో తెలియజేయడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.పాఠశాల యాజమాన్యం స్వాగత ప్రసంగంతో కార్యక్రమాన్ని ప్రారంభించింది. అనంతరం పిల్లల విద్యలో తల్లిదండ్రుల భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మా గౌరవనీయ ముఖ్య అతిథి డీన్ శ్రీ మధుకుమార్ గారు ఈ కార్యక్రమానికి విచ్చేసి తన ప్రేరణాత్మక ప్రసంగంతో అందరినీ ఉత్తేజపరిచారు.క్రికెట్, మహిళల కోసం క్యారమ్స్, వినోదాత్మక పందేలు మరియు టీమ్ గేమ్స్ వంటి వివిధ క్రీడా కార్యక్రమాల్లో తల్లిదండ్రులు చురుకుగా పాల్గొన్నారు. వారి ఉత్సాహం మరియు క్రీడాస్ఫూర్తి అందరినీ ఆకట్టుకుంది.డీన్ శ్రీ మధుకుమార్ గారి సమక్షం కార్యక్రమానికి మరింత గౌరవాన్ని తీసుకువచ్చింది మరియు ఈ వేడుకను మరింత స్మరణీయంగా మార్చింది.ఈ గౌతమ్ ఫ్యామిలీ ఫియెస్టా కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాకుండా, ఐక్యత, ప్రేమ మరియు ఆనందానికి ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. వినయపూర్వకంగా, గౌతమ్ మోడల్ స్కూల్ శాఖ: త్రిముల్గెర్రీ




# గౌతం పబ్లిక్ స్కూల్లో అద్భుత విజ్ఞాన ప్రదర్శన

## ఆనంద పరవశులయిన విద్యార్థులు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : విద్యార్థులలో విజ్ఞానం పెంచేందుకు చదువు ఒకటే మార్గం కాదని, అద్భుత ప్రదర్శనలతో వారిలో నైపుణ్యతను మెరుగుపరిచే విధంగా చూపవచ్చని గౌతమ్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం నిరూపించింది. దానికి కార్యరూపం దాల్చి ఆకాశంలో జరిగే వింత అనుభూతిని విద్యార్థుల కళ్ళకు కట్టినట్లు చూపించే విధంగా పాఠశాలలోనే మినీ ప్లానిటోరియం ఏర్పాటు చేశారు. మెరైన్ వాటర్, డైనోసార్, సోలార్ సిస్టం లాంటి వాటిపై విద్యార్థులకు అవగాహన కలిగించే విధంగా అద్భుత విజ్ఞాన ప్రదర్శన ప్రదర్శించారు. గతంలో వీటిపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు పాఠశాల యాజమాన్యం హైదరాబాదులోని బిర్లా ప్లానిటోరియం తీసుకు వెళ్లేవారు. అటువంటి సైన్స్ విజ్ఞాన ప్రదర్శన ను తిలకించిన విద్యార్థులు ఆనంద పరవశులయ్యారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పుల్వామా అమరవీరులకు జోహార్ : ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిలో వీరమరణం పొందిన భారత సైనికులను స్మరించుకుంటూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఏ.ఎస్. రాజు నగర్ కమిటీ హాల్‌లో రుద్ర గౌడ్, భారత్ ఆధ్వర్యంలో "యూత్ ఫర్ తెలంగాణ" ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు మాట్లాడుతూ, "దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పుల్వామా అమరవీరులకు మనందరం జోహార్ పలకాలి , యువత సమాజ సేవలో ముందుండాలి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి మెడికల్ కాలేజీ వైస్ చైర్మన్ డా. ప్రీతీ రెడ్డి, స్థానిక నాయకులు, యూత్ ఫర్ తెలంగాణ సభ్యులు, విద్యార్థులు, యువకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.


# తప్పుడు కేసుల గతిశీలతపై జాతీయ సదస్సు

## వేదిక కానున్న గీతం అనుబంధ కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ, పత్ర సమర్పణకు ఆహ్వానం

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి:హైదరాబాద్ లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అనుబంధ సంస్థ అయిన కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ 'తప్పుడు కేసుల గతిశీలత' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును ఈ ఏడాది ఆగస్టు 21, 22 తేదీలలో నిర్వహించనున్నట్టు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో దేశవ్యాప్తంగా పలువురు విద్యావేత్తలు, న్యాయ నిపుణులు, విధాన నిర్ణేతలు, పౌర సమాజ ప్రతినిధులు పాల్గొని, 'తప్పుడు కేసులు'గా పేర్కొనబడే ఆరోపణల చర్చ, చారిత్రక నేపథ్యం, అనుభవాలు, వాటి సామాజిక ప్రభావాలపై విస్తృతంగా విశ్లేషించనున్నారు. ముఖ్యంగా లింగ అంశాలు,చట్ట అమలు విధానాలు,ప్రజా అవగాహనలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు.చట్టాల దుర్వినియోగం అనే కథనం న్యాయ వ్యవస్థలపై చూపే ప్రభావాలు, వాటి వల్ల ఏర్పడే విస్తృత సామాజిక పరిణామాలపై ఆధారాలతో కూడిన చర్చను ప్రోత్సహించడం ఈ సదస్సు ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు వెల్లడించారు. అంతేకాక ఇతర దేశాలు, అధికార పరిధుల నుంచి తులనాత్మక అంతర్దృష్టులను పంచుకోవడానికీ ఇది వేదికగా నిలవనుందన్నారు. ఈ సదస్సుకు ఆసక్తి గల పరిశోధకులు, అకడమిషియన్లు పరిశోధనా పత్రాలను సమర్పించవచ్చని తెలిపారు. పత్రాల సారాంశాలను ఫిబ్రవరి 20లోగా పంపాల్సి ఉండగా, ఎంపికైన సారాంశాలను మార్చి 5 నుంచి 14 మధ్య ఆన్‌లైన్‌లో ప్రదర్శిస్తామని చెప్పారు. తుది అంగీకారాన్ని మార్చి 20లోగా తెలియజేస్తారని, ముసాయిదా పత్రాలను మే 15లోగా సమర్పిస్తే జూన్ 15లోగా అభిప్రాయాన్ని అందిస్తామని స్పష్టం చేశారు. సవరించిన తుది పత్రాలను ఆగస్టు 1లోగా సమర్పించాల్సి ఉంటుందన్నారు.ఈ జాతీయ సదస్సు హైదరాబాద్‌లోని కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ ప్రాంగణంలో జరుగుతుందని తెలిపారు. దేశీయ పరిశోధకులు ప్రత్యక్షంగా పాల్గొనవచ్చని, అంతర్జాతీయ స్కాలర్లకు పరిమిత ఆన్‌లైన్ భాగస్వామ్యం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.పరిశోధనా పత్రాలను conferenc e@kspp.edu.in కు పంపవచ్చని, అదే ఈ-మెయిల్ ద్వారా మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చని నిర్వాహకులు సూచించారు

# సామాజిక న్యాయం కోసం పోరాడిన కాటమరాజు

- సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన గొప్ప మహనీయుడు కాటమరాజు
- కాటమరాజు చరిత్రను పాఠ్యాంశ పుస్తకాలలో చేర్చాలి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాటమరాజు జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలి
- పశు సంపద సృష్టించిన రాజు కాటమరాజు
- యాదవ జెఏసి చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః కాటమరాజు తన రాజ్యంలో సబ్బండ వర్గాల ప్రజలకు పెద్ద పీట వేశారని, దక్షిణ భారత దేశంలో సామాజిక న్యాయం కోసం పోరాడిన రాజు కాటమరాజు అని యాదవ జెఏసి చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ తెలిపారు. శనివారం ఎల్బీనగర్ యశోదనగర్ కాలనీలో కాటమరాజు జయంతి ఉత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం 12వ శతాబ్దంలోనే కాటమరాజు కృషి చేశారన్నారు. కాటమరాజు జయంతి వేడుకలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలన్నారు. కాటమరాజు జీవిత చరిత్రను పాఠ్యాంశ పుస్తకాలలో చేర్చాలన్నారు. వ్యవసాయ రంగంతో పాటు పశు సంపదను సృష్టించిన గొప్ప రాజు కాటమరాజు అని కొనియడారు. ఒంగోలు గిత్త ఎద్దు, గోవులను, పాడి పరిశ్రమలను, పాల ఉత్పత్తిని కాటమరాజు కాలంలోనే తయారు చేశారన్నారు. కాటమరాజు నోరు లేని గోవులను, పశువులను కంటికి రెప్పలా కాపాడుకున్నాడని, నేటి యువతరం కాటమరాజు పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని అజయ్ కుమార్ యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో యాదవ జెఏసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజియాదవ్, మీడియా కన్వీనర్ ప్రశాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మొద్దు లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన సాగర్ కాంప్లెక్స్ కాలనీ వాసులు

## కాలనీ అభివృద్ధికి కృషి చేసినందుకు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపిన సంక్షేమ సంఘం సభ్యులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః5 సంవత్సరాలు పదవీ కాలం పూర్తి చేసుకున్న బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ తాజా మాజీ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని శనివారం సాగర్ కాంప్లెక్స్ ఫేస్ - 1 కాలనీ వాసులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించినందుకు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్పోరేటర్‌గా 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్నసందర్భంగా కార్పోరేటర్‌కు శుభాకాంక్షలు తెలియజేశామని, కాలనీ అభివృద్ధిలో కార్పోరేటర్ ముఖ్య భూమిక పోషించారని ఈ సందర్భంగా కాలనీ వాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు చీమర్ల కృష్ణారెడ్డి, రాంరెడ్డి, వెంకటరామ్‌రెడ్డి ప్రధాన కార్యదర్శి, సలహాదారు గంజి కుమారస్వామి, కోశాధికారి జి.రాజేశ్వర్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, సహాయ కార్యదర్శి రజినీసింగ్, మాధవరెడ్డి, వెంకట్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, మహేదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 19న శ్రీ గాయత్రీ షిర్డీ సాయిబాబా శివ సుబ్రహ్మణ్యం ఆలయం నూతన కమిటీ ఎన్నిక కాంటేకార్ మహేష్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి గాయత్రీ నగర్ కాలనీలో ప్రసిద్ధి గాంచిన, శ్రీ గాయత్రీ షిర్డీ సాయిబాబా శివ సుబ్రహ్మణ్యం ఆలయం నూతన కమిటీని ఎన్నుకునేందుకు ఈ నెల 19వ తేదిన ఉదయం 10 గంటలకు ఎన్నికలు నిర్వహించనున్నామని గాయత్రీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంటేకార్ మహేష్ తెలిపారు. భక్తుల అభ్యర్థన మేరకు ఆలయ నూతన కమిటీని ఎన్నుకునేందుకు గాయత్రీనగర్ సంక్షేమ సంఘం చొరవ తీసుకుందన్నారు. ఆలయ కొత్త కమిటీ సభ్యుల ఎన్నిక నిర్వహించాలని, ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కోరుతూ జనవరి 28వ తేదీన ఆలయ కమిటీ అధ్యక్షుడికి ఒక లేఖను అందజేశామ ని చెప్పారు. ఆయన ఎన్నికల నిర్వహణలో విఫలమైనం దున కాలనీవాసులు, భక్తులు అభ్యర్థన మేరకు, గాయత్రీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన సాధారణ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించి మెజారిటీ సభ్యులు ఆమోదం మేరకు ఆలయ కమిటీ ఎన్నికలు తామే నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఆలయ కొత్త కమిటీని ఎన్నుకునేందుకు భక్తులు, కాలనీవాసులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కాంటేకార్ మహేష్ కోరారు.

# 4వ రాష్ట్ర మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ లోని రాజ్ బహదూర్ హాల్ యందు అఖిల భారత విద్యార్థి సమాఖ్య 4 వ రాష్ట్ర మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ. రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 18, 19, 20 తేదీలలో నిజామాబాదు పట్టణంలో జరగనున్నాయి. విద్యను హక్కుగా సాధించేందుకు, విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటాలకు దిశానిర్దేశం చేసే మహాసభలుగా ఇవి నిలవనున్నాయి. రాష్ట్రం నలుమూలల నుండి 750మంది విద్యార్థి ప్రతినిధులు పాల్గొననున్న ఈ మహాసభలను విజయవంతం చేయాలని పుట్ట లక్ష్మణ్ విద్యార్థి లోకానికి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్, రాష్ట్ర నాయకులు చైతన్య యాదవ్, వంశీ వర్ధన్ రెడ్డి, పవన్, అనిల్ ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శి ఉదయ్, లెనిన్ నాయకులు అరుణ్,ఆకాష్, వెంకటేష్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.



ముషీరాబాద్,మేజర్ న్యూస్ : కార్పొరేటర్ గా గాంధీనగర్ డివిజన్ ను అభివృద్ధితో అగ్రస్థానంలో నిలిపి.5 సంవత్సరాలలి పదవి కాలాన్ని సంపూర్ణంగా పూర్తిచేసుకున్న సందర్భంగా అభినందనలు తెలియచేస్తూ...శనివారం .పావని వినయ్ కుమార్" దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో బిజెపి,మహిళా మోర్చ మరియు బిజెవైఎం నాయకుల ఆధ్వర్యంలో దంపతులను సన్మానించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# జహీరాబాద్‌లో ఎంజీ గ్రూప్ 30వ వార్షికోత్సవం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలో ప్రముఖ బస్ మరియు కోచ్ డిజైన్, ఇంజినీరింగ్, తయారీ సంస్థలలో ఒకటైన ఎం జి గ్రూప్ జహీరాబాద్‌లోని తన సమగ్ర తయారీ సముదాయంలో 30 సంవత్సరాల కార్యకలాపాలను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ కీ.శే. శ్రీ మోహన్ వసంత్ కామత్ గారి స్మారకార్థంగా మార్బుల్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఆధునిక బస్ బాడీ తయారీ రంగానికి ఆయన చేసిన విశేష సేవలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహించబడింది. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో సహ-వ్యవస్థాపకురాలు సుధా మోహన్ కామత్, చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ మోహన్ కామత్, డైరెక్టర్ దేవికా అనిల్ కామత్ తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుక స్థాపకుని వారసత్వాన్ని స్మరించడమే కాకుండా, రెండో తరం నాయకత్వం సంస్థను కొత్త దిశగా ముందుకు తీసుకెళ్తున్న సంకల్పాన్ని ప్రతిబింబించింది. కార్యక్రమంలో సీనియర్ అధికారులు, ఉద్యోగులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. 1996లో చిన్న యూనిట్‌గా ప్రారంభమైన జహీరాబాద్ ప్లాంట్, ప్రముఖ వాహన తయారీ సంస్థల సహకారంతో క్రమంగా అభివృద్ధి చెందింది. ప్రభుత్వం వేలంలో కొనుగోలు చేసిన పాత పరిశ్రమ ప్రాంగణంతో ప్రారంభమైన ఈ యూనిట్, మూడు దశాబ్దాల్లో దేశవ్యాప్తంగా గౌరవనీయ స్థానం సంపాదించింది. ప్రస్తుతం జహీరాబాద్ సముదాయంలో ఆటోమోటివ్స్, బస్ , కోచ్, కంపోజిట్స్, గ్రే ఇంజిన్ విభాగాలు కార్యకలాపాలు నిర్వహిస్తూ రాష్ట్ర రవాణా సంస్థలు మరియు ప్రైవేట్ ఆపరేటర్లకు విభిన్న రవాణా పరిష్కారాలు అందిస్తున్నాయి. సంస్థ భవిష్యత్ వృద్ధి దిశగా కీలక నిర్ణయాలు ప్రకటించింది. అధిక ఉత్పత్తి లైన్లను జహీరాబాద్‌కు సమీకరించడం, బెలగావి యూనిట్‌ను ప్రీమియం ఇంటర్‌సిటీ కోచ్‌ల తయారీలో ప్రత్యేకంగా కేంద్రీకరించడం, 2026లో దశలవారీగా విస్తరణ చేపట్టడం వంటి ప్రణాళికలను వెల్లడించింది. ఉత్పత్తి సామర్థ్య విస్తరణ, ఆధునిక సాంకేతికత వినియోగం, స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సంస్థ సీఎండీ అనిల్ మోహన్ కామత్ తెలిపారు. కార్యక్రమం నివాళి చిత్ర ప్రదర్శన మరియు వృక్షారోపణతో ముగిసింది

# కొడంగల్ మాదిరే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రమంతా పాటించాలి



- బీసీలకు 70 మున్సిపల్ ఛైర్మన్లు,4 మేయర్లు ఇవ్వాలి
- బీసీలను అత్యధికంగా గెలిపించిన బహుజనులకు అభినందనలు
- సీఎం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి
- బిజెపి కరీంనగర్ మేయర్ స్థానం బీసీలకు ఇవ్వాలి
- కాంగ్రెస్ 60 మున్సిపల్ ఛైర్మన్లు బీసీలకు ఇవ్వాలి
- బిఆర్ఎస్ 10 చైర్మన్లు ఇవ్వాలి
- ఇవ్వని పార్టీని బీసీ వ్యతిరేక పార్టీగా గుర్తిస్తాం
- రాజకీయ పార్టీలను డిమాండ్ చేసిన బీసీ పొలిటికల్ ఫ్రంట్ నేతలు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కొడంగల్ లో గెలిచిన మూడు స్థానాలలో రెండు బీసీలకు ఇచ్చినట్లుగానే రాష్ట్రమంతట 60 మున్సిపల్ చైర్మన్ లు కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇవ్వాలని బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్ డిమాండ్ చేశారు.బీసీలకు 116 మున్సిపల్ లో 70 మున్సిపల్ చైర్మన్ పదవులు, 7 కార్పొరేషన్ పదవుల్లో 4 మేయర్ స్థానాలు అన్ని పార్టీలు కేటాయించాలని సూచించారు. శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ అంబాల నారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాలరాజ్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలకు ఓట్లు వేసి గెలిపించిన బహుజనుకు అభినందనలు తెలిపారు.

మున్సిపల్ ఎన్నికల్లో 53 శాతం కాంగ్రెస్, 53 శాతం బి.అర్. ఎస్ , 49 శాతం బిజెపి పార్టీలు టికెట్లు ఇచ్చాయి.రిజర్వేషన్ల పరంగా 31శాతం బీసీలకు అవకాశం వచ్చినప్పటికీ 48 శాతం జర్నల్ స్థానాలలో దోపిడి ఆధిపత్య కులాలతో పోటీ పడి అత్యధికంగా స్థానాలలో బీసీలు గెలుపొందారన్నారు కాంగ్రెస్ పార్టీ 80 స్థానాలు మున్సిపల్ చైర్మన్ కైవసం చేసుకుంటున్న సందర్భంగా 60 మున్సిపల్ చైర్మన్ పదవులు బిసిలకు ఇవ్వాలని, బిఆర్.ఎస్ 13 మున్సిపల్ చైర్మన్ స్థానాలలో 10 చైర్మన్ పదవులు బిసిలకు ఇవ్వాలని లేకుంటే బి ఆర్ ఎస్ పార్టీని బీసీ వ్యతిరేక పార్టీగా పరిగణించాల్సి వస్తుందని హెచ్చరించారు. 7 కార్పొరేషన్ లలో కాంగ్రెస్ పార్టీకి 5 మేయర్ స్థానాలలో 3 బీసీలకు మేయర్ పదవులు ఇవ్వాలని, కేంద్రమంత్రి బండి సంజయ్ బీసీ ల పక్షపాతే అయితే, కరీంనగర్ మేయర్ పదవి బీసీలకు ఇచ్చి చిత్త శుద్ధిని చాటుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీ రిజర్వేషన్ల పట్ల,బీసీ బడ్జెట్ పట్ల ,మంత్రి పదవులు ,నామినేటెడ్ పదవులలో తీవ్ర అన్యాయం చేసిన విషయం లోకానికి తెలుసునని అన్నారు. బిసి బిల్లు విషయం లో దేశానికి తెలంగాణ రోల్ మాడల్ అని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మున్సిపల్ ఎన్నికల్లో బిసిల పట్ల మీకుందే చిత్త శుద్ధి చూపెట్టడానికి ఇదే మంచి అవకాశమని చెప్పారు. ఇప్పుడు ఎన్ని మున్సిపల్ చైర్మన్ లు ,ఎన్ని మేయర్ లు బీసీలకు ఇచ్చిన ,బిజెపి, బి,అర్,ఎస్, , కమ్యూనిస్టు పార్టీలు అడ్డు రావని తెలిపారు. ఇప్పుడు మీ చిత్త శుద్ధి నిరూపించుకోవాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కు విజ్ఞప్తి చేశారు.అలా కాకుండా కాంపెయిన్ పేరుతో అగ్ర వర్ణ ఆధిపత్య దోపిడి వర్గాలకు గెలుపు గుర్రాల పేరుతో ఒకే సామాజిక వర్గానికి పదవులు కట్టబెడితే రాబోయే ఎన్నికల్లో మీ పార్టీలకు గ్రామాల్లో చావు దప్పుకొట్టిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎస్ దుర్గయ్య గౌడ్, కన్వీనర్స్ బైరు శేఖర్, అయిలి వెంకన్న గౌడ్ , ఎల్లికట్టే విజయ్ కుమార్ గౌడ్,ఉపాధ్యక్షులు నాగభూషణం, హైద్రాబాద్ అధ్యక్షులు దామోదర్,శ్రీకాంత్ గౌడ్,శ్రీను, నరేశ్ మాదిగ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# కూకట్‌పల్లి ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్త ప్రజలు ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. మహా శివరాత్రి పర్వదినం అందరికీ శాంతి, సౌభాగ్యం తీసుకురావాలని ప్రార్థిస్తూ ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోక్సో కేసులో నిందితుడికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష



ఎల్బీనగర్,మేజర్ న్యూస్ ప్రతినిధి: నాగోల్ పోలీస్ స్టేషన్ లో 2021లో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి కోర్టు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. నాగోల్‌లోని బీరప్ప టెంపుల్, జైపూరీ కాలనీకి చెందిన పశువుల అంకిత్ (23) అనే యువకుడు, మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధింపులకు గురిచేసిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయగా, దర్యాప్తు అనంతరం నిందితుడిపై చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసును విచారించిన రంగారెడ్డి జిల్లా ఫాస్ట్‌ట్రాక్ కోర్టు, సమర్పించిన సాక్ష్యాలు, ఆధారాలను సమగ్రంగా పరిశీలించి నిందితుడు దోషి అని నిర్ధారించింది. కోర్టు నిందితుడికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించడంతో పాటు రూ.10,000 జరిమానా విధించింది. అదనంగా బాధిత బాలికకు రూ.1 లక్ష పరిహారం చెల్లించాలని ఆదేశించింది. ఈ మేరకు శుక్రవారం న్యాయమూర్తి పద్మావతి తీర్పు వెలువరించారు. పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు. ఇటువంటి కేసుల్లో బాధితులకు న్యాయం అందేలా దర్యాప్తు మరింత పటిష్టంగా కొనసాగిస్తామని తెలిపారు.

# మున్సిపల్‌లో బీసీల విజయం ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రిజర్వేషన్ల రాజకీయ ఆటలో భాగంగా జరుగుతున్న ప్రతి ఎన్నికల్లో, బీసీలే పైచేయి సాధిస్తున్నారని, ఈ విజయం ప్రభుత్వానికి గడ్డి హెచ్చరికగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం పేర్కొన్నారు. అబిడ్స్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీసీ రిజర్వేషన్ బిల్లుపై రాజకీయ పార్టీల వైఖరిని తీవ్రంగా విమర్శించారు. ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి వివిధ బీసీ సంఘాల నాయకులు, మహిళా నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అధ్యక్షత వహించిన గుజ్జ సత్యం మాట్లాడుతూ, "బీసీ రిజర్వేషన్ బిల్లును రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకొని, అమలు విషయంలో మాత్రం అన్ని పార్టీలు బీసీలను మోసం చేశాయని ఆరోపించారు. ఎన్ని హామీలు ఇచ్చినా, అసలు బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్ కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారు" అని మండిపడ్డారు.తాజా మున్సిపల్ ఎన్నికల్లో 116 మున్సిపాలిటీలు, 10 కార్పొరేషన్లలో మొత్తం 2900 కు పైగా ఎన్నికలు జరిగిన వార్డుల్లో, మెజారిటీ బీసీ అభ్యర్థులు విజయాలు సాధించడం గమనార్హం. ఇందులో ఎక్కువ భాగం జనరల్ సీట్లలోనే వచ్చాయి, ఇది బీసీల ఐక్యతకు నిదర్శనం" అని అన్నారు.

రిజర్వేషన్ బిల్లుపై అన్ని రాజకీయ పార్టీలు ఒకే తాటిపై నడుస్తూ బీసీలను మోసం చేశాయి. కానీ మున్సిపల్ ఎన్నికల్లో బీసీ ఓటర్లు ఐక్యంగా నిలబడి, తమ వర్గానికి చెందిన అభ్యర్థులను గెలిపించడం చారిత్రాత్మకం" అని అన్నారు. గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ బీసీ అభ్యర్థులు జనరల్ సీట్లలో 43 శాతం సాధించారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో 53 శాతం విజయాలు సాధించడం గొప్ప మార్పుగా అభివర్ణించారు. బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుంద్రు కుమార స్వామి మాట్లాడుతూ, బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వకుండా, కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే ఉపయోగించుకోవాలని చూసే రాజకీయ పార్టీలకు ఈ ఎన్నికల ఫలితాలు గట్టి బుద్ధి చెప్పాయి" అన్నారు.బీసీ జేఏసీ కన్వీనర్ రాజునేత మాట్లాడుతూ బీసీల ఓటు శక్తి ఎంత ప్రభావవంతమో ఈ ఎన్నికలు రుజువు చేశాయని చెప్పారు.ఓబీసీ జాతీయ అధ్యక్షులు ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ "ఈరోజు వచ్చిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో 53% పైగా బీసీ అభ్యర్థులు విజయం సాధించడం బీసీ సమాజం ఇచ్చిన రాజకీయ తీర్పుగా చెప్పారు. రిజర్వేషన్ లేకపోయినా, బీసీలు తమ శక్తిని ప్రజాస్వామ్య మార్గంలో నిరూపించుకున్నారు" అని అన్నారు.బీసీ రిజర్వేషన్ బిల్లు, బీసీల రాజకీయ, సామాజిక హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమం మరింత ఉధృతం చేయాలని సమావేశానికి హాజరైన బీసీ నాయకులు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో బీసీ నేతలు మనోజ్ కుమార్, జోగు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగుదల తగ్గినా, బరువు పెరిగినా ఆలస్యం చేయొద్దు : వైద్య నిపుణులు




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్ ట్విన్ సిటీస్‌లో పిల్లల ఎదుగుదల లోపాలు, అధిక బరువు సమస్యలకు సమగ్ర పరిష్కారంగా 'గ్రోత్ అండ్ చిల్డ్‌హుడ్ ఒబెసిటీ క్లినిక్'ను ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ టి ఉషారాణి మాట్లాడుతూ, ఇటీవల పిల్లలు ఎత్తులో పెరగకుండా బరువు మాత్రం వేగంగా పెరుగుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందన్నారు. క్రమం తప్పకుండా గ్రోత్ మానిటరింగ్, బిఎమ్ఐ ట్రాకింగ్, సరైన పోషకాహార సలహాలు తప్పనిసరి అని తెలిపారు. క్లినిక్ లక్ష్యాన్ని వివరిస్తూ విభాగాధిపతి డాక్టర్ రవీందర్ రెడ్డి పెరిగే మాట్లాడుతూ, చిన్న ఎత్తు లేదా అధిక బరువును తాత్కాలిక సమస్యగా తీసుకోకూడదని, ఇవి భవిష్యత్తు ఆరోగ్య సమస్యలకు సంకేతాలు కావచ్చని అన్నారు. ఈ క్లినిక్‌లో గ్రోత్ చార్టింగ్, ఒబెసిటీ రిస్క్ అసెస్‌మెంట్, మెటబాలిక్ స్క్రీనింగ్ సదుపాయాలు ఉంటాయని తెలిపారు. నియమిత వెల్-చైల్డ్ చెక్-అప్స్ ప్రాముఖ్యతపై డాక్టర్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రారంభ దశలోనే సమస్యలను గుర్తించి ఆహార, జీవనశైలి మార్పులతో సరిచేయవచ్చన్నారు. కుటుంబ జీవనశైలిలో మార్పుల అవసరాన్ని డా. టి స్వాతి వివరించారు. ప్రాసెస్డ్ ఆహారాల నియంత్రణ, శారీరక చురుకుదనం, సరైన నిద్ర, స్క్రీన్ టైమ్ తగ్గించడం కీలకమని సూచించారు. సమగ్ర శిశు సంరక్షణపై డా. మధు మోహన్ రెడ్డి మాట్లాడుతూ, నివారణాత్మక వైద్యం పిల్లల దీర్ఘకాల ఆరోగ్యానికి అత్యంత అవసరమని తెలిపారు. హార్మోనల్ మూల్యాంకనంపై డా. అమర్ నాథ్ కులకర్ణి మాట్లాడుతూ, తీవ్రమైన ఎదుగుదల లోపాలు లేదా స్థూలకాయం ఉన్న పిల్లలకు ఎండోక్రైన్ పరీక్షలు అవసరమన్నారు.

# తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరమ్ మేడ్చల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా సూరారం కావేరి ఎంపిక

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరమ్ మేడ్చల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా సూరారం కావేరిని నియమించినట్లు సంస్థ ఛైర్పర్సన్ డా. వ్యాసభట్ శ్రీవాణి చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్పందించిన సూరారం కావేరి మాట్లాడుతూ, "మా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ఛైర్పర్సన్ డా. వ్యాసభట్ శ్రీవాణి చౌదరి కి, మా నియామకానికి కృషి చేసిన తెలంగాణ ప్రధాన కార్యదర్శి జట్ల పద్మావతి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మానవ హక్కుల పరిరక్షణ కోసం మా శక్తి మేరకు పనిచేస్తాం. బాధితులకు అండగా నిలిచి, న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తాం," అని పేర్కొన్నారు. అలాగే, "సంస్థ అభివృద్ధికి సద్వ్యవస్థాపకతతో పనిచేస్తాం. హక్కులు భంగమవుతున్న ప్రతిసారి తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరమ్ తరఫున గట్టిగా స్పందిస్తాం. మా నియామకం సామాజిక బాధ్యతను మరింత పెంచింది," అని అన్నారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు, స్థానిక ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు నూతనంగా నియమితులైన మేడ్చల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



హస్తినాపురం ఓపెన్ జిమ్ లో భారత వీర సైనికులకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది, ఆర్టీసీ రిటైర్మెంట్ సభ్యులు బాలాజీ, శ్రీనివాస్, బిఎస్ రావు, పిఎన్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, బిజెపి మాధవ రెడ్డి, రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు నెల్లోజు సల్వాచారిలు పాల్గొని దేశ రక్షణలో అమరులైన వీరులకు ఘనంగా నివాళులర్పించారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

# జవహర్ నవోదయ విద్యాలయంలో 'ఫుట్‌బాల్ ఫర్ స్కూల్స్' కార్యక్రమం

## విద్యార్థులకు ఎమ్మెల్యే గాంధీ ఫుట్‌బాల్‌ల పంపిణీ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్లలో ఉన్న పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయ, రంగారెడ్డి పాఠశాల ప్రాంగణంలో 'ఫుట్‌బాల్ ఫర్ స్కూల్స్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికిఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ సెక్రెటరీ శ్రీ పాల్గుణ గారితో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ఫుట్‌బాల్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ విద్యార్థులకు ఫుట్‌బాల్‌లను అందించడం ఆనందంగా ఉందన్నారు. క్రీడల ద్వారా విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా మారుతారని తెలిపారు. ఫుట్‌బాల్ క్రీడలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో రాణించి మన ప్రాంతం, రాష్ట్రం, దేశానికి కీర్తి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచడంతో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఒక క్రీడను ఎంచుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం గచ్చిబౌలి ప్రిన్సిపాల్ జితేంద్ర కుమార్, జవహర్ నవోదయ విద్యాలయ రంగారెడ్డి ప్రిన్సిపాల్ విజయభాస్కర్, ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మంత్రిప్రగడ సత్యనారాయణ, విష్ణు వర్ధన్ రెడ్డి, అనిల్, ప్రభాకర్, వేణుగోపాల్ రెడ్డి, నగేష్, శ్రీశైలం, లక్ష్మణ్, నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పాపయ్య కుంటను రక్షించేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. శనివారం పాపయ్య కుంటలోకి తుర్కచెరువు నుంచి మురికి నీళ్లు డైవర్షన్ చేసి గత నాలుగు సంవత్సరాలుగా మంచినీటి చెరువుని మురికినిడి చెరువు చేయడమే కాకుండా భూగర్భ జలాలు కలుషితం గుర్రపు డెక్క సమస్యతో కాలనీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే తురకచెరువు నుండి వచ్చే మురికినీరు రాజధాని స్కూల్ నుంచి బండారు లేఔట్ లో ఎస్ ఎన్ డి పి కల్వాలని తుర్కచెరువు వద్ద కాలనీ ప్రజలు ఆకుల సతీష్, అల్లాడి మహేష్ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ సర్కిల్ పరిధిలో సర్వే నంబర్ 105లో దాదాపు 10 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పాపయ్య కుంట 2021 వరకూ ప్రజల వినియోగానికి అనుకూలమైన మంచినీటి చెరువుగా ఉండేది. అయితే నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ ఏర్పడిన అనంతరం నిర్వహించిన ఎస్ఎన్‌డీపీ పనుల కారణంగా చెరువులోకి మురికి నీరు చేరి తీవ్రంగా కలుషితమైందని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న తురుక చెరువు నుండి బండారు లేఔట్, రెడ్డి అవెన్యూ మార్గంగా అంబీర్ చెరువులోకి వెళ్లే వర్షపు నీరు, మురికి నీటి ప్రవాహ మార్గాలను మార్చడంతో గ్రీన్ ఫీల్డ్, మధుర నగర్ ప్రాంతాల మీదుగా పాపయ్య కుంటలోకి డ్రైనేజ్ నీరు చేరుతోందని తెలిపారు. 2021లో ఎస్ఎన్‌డీపీ పనుల పేరుతో చేపట్టిన మార్పుల వల్ల పాపయ్య కుంట మంచినీటి చెరువుగా ఉండాల్సిన స్థితి నుంచి మారి మురికినీటి చెరువుగా మారిందని ఆరోపించారు. ప్రస్తుతం సర్వే నంబర్ 109 ప్రాంతంలో ప్రతిరోజూ ఓపెన్ డ్రైనేజ్ రూపంలో మురికినీరు ప్రవహించడం వల్ల దోమల పెరుగుదల, భూగర్భ జలాల కాలుష్యం వంటి సమస్యలు తీవ్రతరం అయ్యాయని, గత నాలుగేళ్లుగా పాపయ్య కుంట చెరువులో గుర్రపు డెక్క పేరుకుపోవడంతో దోమల సమస్య పెరిగిందన్నారు. అదేవిధంగా చెరువు చుట్టుపక్కల ప్రాంతాలు కూడా డ్రైనేజ్ నీటితో నిండిపోవడం ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారిందన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లాడి మహేష్ గుప్తా, కోటగిరి రాంబాబు గుప్త, కృష్ణమోహన్, రంజిత్, మాధవరావు, అరుణ్ రావు, శ్రీనివాస్, సతీష్, పాండు, సుబ్బరాజు గుప్తా, సునీల్ గుప్తా, కళ్యాణ్ గుప్తా, అల్లం రాము, నాగరాజు, అమలేశ్వరి, శ్రీహరి గుప్తా,సునీల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు






రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 14 : ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ 45వ వార్షికోత్సవ వేడుకలను "కిల్కారీ" పేరిట రంగుల థీమ్‌తో ఘనంగా నిర్వహించింది. ఈ థీమ్ బాల్యంలోని నవ్వులు, అమాయకత్వం, ఆనందాన్ని ప్రతిబింబించింది. సంస్కృతి సృజనాత్మకతల సమ్మేళనంగా నిలిచాయి. ప్రతి ప్రదర్శనను సంవత్సరంలోని వివిధ నెలల్లో జరుపుకునే పండుగల ఆధారంగా ఆలోచనాత్మకంగా రూపకల్పన చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, గనులు భూగర్భ శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర ˇమాన్ని ప్రారంభించారు. ఈ సంద ˇర్భంగా ఆయన మాట్లా డుతూ.. నాణ్యమైన విద్యతో వి ద్యా ర్థు ల న ు బాధ్యతాయుత తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. విద్య నాయకత్వ లక్షణాలను పెంపొందించి, సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనేలా త యారు చేస్తుందని తెలిపారు. ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ 45 సంవత్సరాల విద్య సేవలను ప్రశంసించారు. క్రమశిక్షణే విజయానికి పునాది అని, క్రమశిక్షణ లేకుండా ఎవరూ జీవితంలో ముందుకు సాగలేరని చెప్పారు. పిల్లల్లో క్రమశిక్షణ పెంపొందించడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమని, తమ పిల్లల విద్యా ప్రయాణంలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో డీన్ రమాంజుల, ప్రిన్సిపాల్ రేఖా రావు (సీబీఎస్ఈ) ప్రిన్సిపాల్ ఫాతిమా కాజిమ్, కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 22న బిసి సింహ గర్జన

## విజయవంతం చేయాలని పిలుపు

### బేరి రామచందర్ యాదవ్, ఓరుగంటి వెంకటేశ్వర్లు



హైదరాబాద్, మేజర్ న్యూస్: బీసీవై పార్టీ బోడే రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే బీసీల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణలో బీసీలకు రాజ్యాదికారంకు మద్దతుగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. ముఖ్య కూడలి హైదరాబాద్ పట్టణ నడిబొడ్డున గల బీసీవై పార్టీ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే 22న సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీసీలకు మద్దతుగా తెలుగు రెండు రాష్ట్రాల చైర్మన్ తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం పాల్గొని విజయవాడలో జరిగే బీసీల సింహగర్జన కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ తాను కూడా విజయవాడలో జరిగే సింహగర్జన కార్యక్రమంలో కార్యవర్గంతో సహా పాల్గొంటారని పేర్కొనడం జరిగింది. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సహకారంతో బహుజన రాజ్య అధికారం కోసం ఈ సింహగర్జన పునాదిరాయిగా ఉంటుందని బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు కార్యకర్తలు అందరూ ఇరు రాష్ట్రాల నుండి పాల్గొని సహకరించాలని బోడె రామచంద్ర యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంలో బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బీసీ లందరూ ఎస్సీ ఎస్టీ మైనార్టీ బహుజన రాజ్యం కోరుకునే పెద్దలందరూ కార్యకర్తలు నాయకులు అభిమానులు అందరూ ముఖ్యంగా యువత మహిళలు సంపూర్ణ మద్దతు తెలియజేయాలని విజయవాడలో జరిగే సింహ గర్జనలో అందరు పాల్గొనాలని అభ్యర్థించారు ముఖ్యంగా ఈ కార్యక్రమానికి బోడే రామచంద్ర యాదవ్ గారికి తెలుగు రెండు రాష్ట్రాల చైర్మన్గా మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చిన బీసీ నాయకులు కార్యకర్తలు కాకుండా తెలంగాణ రాష్ట్రం నలుమూలలనుండి కూడా కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది. తెలంగాణ బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు బిసివై పార్టీ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ ఓరుగంటి వెంకటేశ్వర్లు కంటెస్టెడ్ ఎమ్మెల్యే,, ఆర్గనైజర్ సెక్రెటరీ హరి కృష్ణ చారి మరియు ఉపాధ్యక్షులు ఈశ్వరన్న ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం యువజన విభాగం అధ్యక్షులు సుమన్, రాష్ట్ర బీసీ కులాల ఐక్యవేదిక గౌరవ సలహాదారులు పట్లూరి కృష్ణమోహన్, శేర్లింగంపల్లి మాదాపూర్ యాదవ్ సంఘం పెద్దలు ఎర్రగుంట్ల వెంకటేష్ యాదవ్, పల్నాడు యాదవ సంఘం నాయకులు, సినిమా డైరెక్టర్ మురళి యాదవ్, యాదవ్ కులాల జేఏసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, బీసీవై పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ శివకుమార్ యాదవ్, బీసీ నాయకులు ఈశ్వరయ్య గౌడ్, మరియు తెలంగాణ రాష్ట్రంలో బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొని సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ విజయవంతం చేయడం జరిగింది.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా

ఆసక్తి గల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# హైదరాబాద్ రైల్వే స్టేషన్ తనిఖీ

## దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ



హైదరాబాద్, మేజర్ న్యూస్ : దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఈరోజు హైదరాబాద్ (నాంపల్లి) రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న పునరాభివృద్ధి పనులపై వివరణాత్మక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఆయనతో పాటు సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ గోపాలకృష్ణన్ ఆర్, ఇతర సీనియర్ రైల్వే అధికారులు ఉన్నారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ హైదరాబాద్ (నాంపల్లి) రైల్వే స్టేషన్‌లో రూ. 327.27 కోట్ల వ్యయంతో చేపట్టిన అమృత్ స్టేషన్‌లో జరుగుతున్న పునరాభివృద్ధి పనులను వివరంగా పరిశీలించారు. డివిజనల్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాబోయే స్టేషన్ అభివృద్ధి ప్రణాళికల గురించి జనరల్ మేనేజర్‌కు దృష్టికి తీసుకొనివచ్చారు. ఆయన పునరాభివృద్ధి పనులు కొనసాగుతున్న ప్రదేశంలో పనులను సమీక్షించారు. ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసి రైలు వినియోగదారుల కోసం నూతనంగా ఏర్పాటు చేస్తున్న వసతులు, సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవడానికి పనులను వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రధాన మౌలిక సదుపాయాల మార్పులతో కూడిన పునరాభివృద్ధి పనుల జరుగుతున్న సమయంలో ప్రయాణీకుల అసౌకర్యాన్ని తగ్గించడానికి అనుసరించాల్సిన సమగ్ర చర్యలపై జనరల్ మేనేజర్ డివిజన్ అధికారులకు ఆదేశించారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ స్టేషన్ పశ్చిమ వైపున ఉన్న క్యారేజ్ మెయింటెనెన్స్ డిపోను కూడా పరిశీలించారు. డిపోలోని పని తీరు, సిబ్బందికి అందుబాటులో ఉన్న సౌకర్యాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అధికారులు/సిబ్బందితో కూడా ఆయన సంభాషించారు. పని చేస్తున్నప్పుడు అనుసరిస్తున్న భద్రతా చర్యలను అడిగి తెలుసుకున్నారు.

# బాణాల మల్లికార్జున రావు సంస్మరణలో! పుస్తకావిష్కరణ! !



కాంస్యకార వీర చరిత్రము– బొమ్మకంటి ప్రభాకరకవి 120 ఏళ్ళ క్రితం రాసిన ధర్మ పాల విజయము – కావ్యానికి అర్ధాలతో పునర్ముద్రణ చేసిన గ్రాంధాన్ని ఆవిష్కరించారు. నూతలపాటి వెంకటరత్నశర్మ రాసిన సుభాషితాని సంస్కృత శ్లోకాలు అర్ధాలు ఉన్న శతకాన్ని ఆవిష్కరించారు. విశ్వ బ్రాహ్మణ ధర్మ పీఠం ఈ ఆవిష్కరణ సభ చేసింది. రాంనగర్ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం లో ఈ వేడుక జరిగింది. సనాతన సాహిత్య పరిషత్ వ్యవస్థాపకులు బాణాల మల్లికార్జునరావు సంస్మరణలో ఈ పుస్తావిష్కరణలు జరిగాయి. సభాపతి ఆచార్య టి. గౌరీ శంకర్ సాహితీవేత్తలు పెదపాటి నాగేశ్వర రావు డా. బి. జయరాములు ఆచార్య మసన చెన్నప్ప కొన్యాలా శివానందం కొండపి శ్రీ వెంకట గణేష్ బాబు వాణీశ్వర్ శాస్త్రి ఈ వేడుకలో పాల్గొన్నారు

**: ముషీరాబాద్‌మేజర్ న్యూస్**

# ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : బంజారా ఆరాధ్యదైవం శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు జూబ్లిహిల్స్ నియోజకవర్గం, బంజారానగర్‌లో టీపీసీసీ కాంగ్రెస్ పార్టీ ఎస్‌టి సెల్ కో–ఆర్డినేటర్ రమేష్ నాయక్, ఎర్రగడ్డ డివిజన్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రఘునాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జూబ్లిహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి విజయారెడ్డి, సినీనటుడు లోబో మరియు హైదరాబాద్ గ్రంధాలయ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి తదితరులు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు రవిగౌడ్, బాబునాయక్, హరినాయక్, నాను, రాజ్‌కుమార్‌గౌడ్, రూపేష్, జి. రాము, సుమోరాజు, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనుల పరిశీలన

## మాజీ కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఖుబా మజీద్ వద్ద కొనసాగుతున్న స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పనులను మాజీ కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్, మేడ్చల్‌జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ గౌసుద్దీన్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రతి సంవత్సరం ఈ ప్రాంత ప్రజలు నీటి నిల్వల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే ఉద్దేశంతో స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులతో సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులు నిర్వహించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కో–ఆర్డినేటర్ వీరారెడ్డి, సయ్యద్ నసీర్, మహ్మద్, జ్ఞానేశ్వర్, యోగిరాజు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 10 ఏళ్ల పదవీ కాలం పూర్తి..కార్పొరేటర్‌కు ఘనంగా సన్మానం



సనత్ నగర్, మేజర్ న్యూస్:?సనత్ నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి పదేళ్ల పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా శనివారం డివిజన్ లోని 60 ఫీట్ రోడ్డులో అభిమానులు, ఆత్మీయుల సమక్షంలో సన్మాన సభ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. వేడుకకు ముఖ్య ఆహ్వానితులుగా విచ్చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ లక్ష్మి బాల్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. బొకే అందజేసి మిఠాయిలు తినిపించి ప్రత్యేకంగా అభినందించారు. ఇదే వేదికపై డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయనతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. గత పదేళ్లలో తన సహకారంతో కార్పొరేటర్ సుమారు 150 నుండి 200 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు, బిటి రోడ్లు, డ్రైనేజీ పైప్‌లైన్లు, స్ట్రామ్ వాటర్ పైప్‌లైన్లు, హై టెన్షన్ వైర్ల మార్పు, కమిటీ హాళ్ల నిర్మాణం, పార్కుల సుందరీకరణ వంటి ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టి సనత్ నగర్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దారని ప్రశంసించారు. 32 బస్తీల నుండి విచ్చేసిన డివిజన్ ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రెటరీలు ఆమె సేవలను కొనియాడుతూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామాన శేషు కుమారి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సురేష్ గౌడ్, మీర్జా ఖలీల్ బేగ్, కొలను భూపాల్ రెడ్డి, మల్లారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరంలో మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: చిలకలగూడా గ్రౌండ్‌లో ఎం.కె.ఎం. ఫౌండేషన్ ప్రెసిడెంట్ మురళి ఆధ్వర్యంలో పుల్వామా దాడి ఘటనను స్మరించుకుంటూ కర్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఘనంగా ఆక్స్‌ఫర్డ్ హై స్కూల్ వార్షికోత్సవ వేడుక



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకను హిమాయత్ నగర్ లోని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కిల్కారి థీమ్ తో జరిగిన వార్షికోత్సవ వేడుక అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్మిక మంత్రి డాక్టర్ వివేక వెంకటస్వామి హాజరై మాట్లాడారు. సరైన విద్య నాగరిక, బాధ్యతాయుత వ్యక్తులుగా తీర్చిదిద్దుతుందని అన్నారు. పాఠశాల దశ నుంచి విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని చెప్పారు. 45 సంవత్సరాల విద్యా సేవలను ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. గౌరవ అతిథులు గా ఏవీఎస్ శిరీష ,కౌసర్ సయ్యద్ లు హాజరయ్యారు. పాఠశాల డైరెక్టర్ ప్రార్ధన మణికొండ దూరదృష్టి, నాయకత్వాన్ని ఈ సందర్భంగా వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డీన్ రమాంజుల, ప్రిన్సిపాల్ లు రేఖా రావు, ఫాతిమా కాజీమ్, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా : ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : పేదుల ఆరోగ్యం కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ అన్నారు. ఎముకమజ్జ మార్పిడి చికిత్స పొందుతున్న రాజీవ్ గాంధీ నగర్, బాచుపల్లి నివాసి బి. ఆనంద్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 3.25 లక్షల ఎల్ఓసి చెక్కును శనివారం కుత్బుల్లాపూర్ నిజాంపేట్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్స కోసం ఎదురు చూసేవారు ఎల్ఓసి విధానాన్ని దరఖాస్తు చేసుకొని తక్షణ చికిత్స పొందాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కోఆప్షన్ సభ్యుడు సతీష్, మాజీ కార్పొరేటర్లు రాఘవేంద్ర రావు, సుజాత, శెనిగల్ ప్రమీల యాదవ్, పార్టీ నాయకులు సాంబశివ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, దుండిగల్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గణేష్ దేవాలయంలో ఆలరించిన చెరువు హరి పినాకపాణి ప్రవచనం

- ఆనందింప చేసిన శంకరన్ భక్తి పాటలు
- ప్రవచన కర్త పినాకపాణి, శంకరన్‌లను సత్కరించిన సోమయాజులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః మహా శివరాత్రిని పురస్కరించుకొని వనస్థలిపురం ఎన్జీఓస్‌కాలనీలోని శ్రీ గణేష్ దేవాలయ ప్రాంగణంలో శ్రీ గణేష్ దేవాలయం వారి నిర్వహణలో వనస్థలిపురం భక్త సమాజం వారి సమర్పణలో చెరువు హరి శ్రీ పినాకిపాణి వారిచే మహా శివరాత్రి వైభవం ప్రవచనం కార్యక్రమం జరిగింది. కార్యక్రమం మొదట్లో భక్తి పాటలతో డి.బి. శంకరన్ భక్తులను ఆలరించారు.





అనంతరం శివరాత్రి యొక్క గొప్పతనాన్ని, ఆ మహా శివ రాత్రి యొక్క విశేషాన్ని భక్తులకు అర్థమయ్యే రీతిలో ప్రవచనం ద్వారా చెరువు హరి శ్రీ పినాకపాణి శర్మ భక్తులను ఆనందింప చేశారు. కార్యక్రమంలో భాగంగా గణే ష్ దేవాలయ సేవా సమితి కార్యదర్శి పి.వి.కె సోమయాజులు ముందుగా భక్తి గీతాలు ఆలపించిన డి.బి శంకరన్‌ను, ప్రవచన కర్త పినాకపాని శర్మ ను పూల మాలతో సత్కరించారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు, కాలనీ వాసులకు వనస్థలిపరం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

# "పా-వాలెంటైన్ డే" వేడుకలో పెంపుడు జంతువుల స్నేహబంధం







కొంపల్లి మేజర్ న్యూస్ : పెట్ ఫోక్ కొంపల్లి హాలులో హృదయాన్ని హత్తుకునే "పా-వాలెంటైన్ డే" వేడుకను శనివారం ఘనంగా నిర్వహించింది. ఈ వేడుకలో పెట్ పేరెంట్స్ తమ ముద్దైన పెంపుడు జంతువులతో కలిసి వాలెంటైన్ డే ప్రత్యేక అనుభూతిని ఆస్వాదించారు. ఈ వేడుకకు అద్భుతమైన స్పందన లభించింది. సరదా కార్యక్రమాలు, ఇంటరాక్టివ్ గేమ్స్, ప్రత్యేక గ్రూమింగ్ సెషన్లలో పాల్గొనడానికి ప్రతిఒక్కరూ ఉత్సాహం కనబరిచారు. ముఖ్య ఆకర్షణగా ఉచిత పెట్ హెల్త్ చెక్-అప్ ఏర్పాటు చేయబడింది, ఇందులో నిపుణుల సూచనలతో పెంపుడు జంతువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు. వాలెంటైన్ థీమ్ ఫోటో బూత్ ఈ వేడుకకు అదనపు ఆకర్షణ జోడించింది. పెట్ పేరెంట్స్ తమ పెంపుడు జంతువులతో అందమైన జ్ఞాపకాలను బంధించుకునే అవకాశం పొందారు. పెంపుడు జంతువులు, వారి యజమానుల మధ్య నిస్వార్థ ప్రేమను ప్రతిబింబిస్తూ, పెట్‌ఫోక్ తమ పెట్ వెల్‌నెస్, ఆనందభరిత అనుభవాల పట్ల నిబద్ధతను మరొకసారి చూపించింది.

# శంకరమఠంలో విశేష పూజలు నేడు



నల్లకుంట, మేజర్ న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా నల్లకుంట లోని శంకరమఠంలో ఆదివారం ఉదయం నుంచి సోమవారం ఉదయం వరకు పలు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు శంకరమఠం ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాసమూర్తి, బ్రాంచ్ హెడ్ గోరుగంతు రవి శుక్రవారం మేజర్ న్యూస్ కు తెలిపారు. శంకరమఠం ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం 6 గంటల 30 నిమిషాల నుంచి రాత్రి 9 గంటల 30 నిమిషాల వరకు నాట్యాంజలి సాంస్కృతిక కార్యక్రమం జరుగుతుందని వివరించారు. సోమవారం ఉదయం 9గంటల 30 నిమిషాలకు గిరిజా కళ్యాణం జరుగుతుందని తెలిపారు

## కూన శ్రీశైలం గౌడ్‌ని కలిసిన నూతనంగా ఎన్నికైన కాలనీల అధ్యక్షులు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సూరారం డివిజన్ లోని కృష్ణా నగర్, ఇందిరానగర్ కాలనీల నుండి ఎన్నికైన నూతన అధ్యక్షులు బషీర్, సాజిద్, వారి కార్యవర్గం అందరూ స్థానిక కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ని వారి నివాసంలో శనివారం కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తమ కాలనీలలో గల సమస్యలను వారికి వివరించారు. వారి సమస్యలను సాధ్యమైనంత తొందరలో పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు శ్రీశైలం గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణానగర్, ఇందిరా గాంధీ నగర్ కాలనీ వాసులతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## చందానగర్‌లో కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

చందానగర్,మేజర్ న్యూస్ : కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చందానగర్ గోపి నగర్ ప్రాంతానికి చెందిన గురవయ్య అలియాస్ ఆనంద్ (37) కూలిపని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం అర్ధరాత్రి సుమారు 00:30 గంటల కుటుంబ విషయం తన సోదరుడు పోలయ్య అలియాస్ యేసుతో ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు డయల్ 100 కు సమాచారం అందించగా, వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇద్దరినీ శాంతింపజేసి సమస్యను పరిష్కరించారు. అనంతరం పోలీసులు అక్కడి నుంచి వెళ్లిన తర్వాత సుమారు 01:00 గంటల సమయంలో గురవయ్య అలియాస్ ఆనంద్ మద్యం మత్తులో ఇంటి లోపలికి వెళ్లి కుటుంబ సభ్యులను భయపెట్టే ఉద్దేశంతో ఉరేసుకున్నాడు. ఈ విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే తలుపు బద్దలు కొట్టి అతనిని బయటకు తీసి ప్రభుత్వ ఆసుపత్రి, కొండాపూర్ కు చికిత్స నిమిత్తం తరలించారు. అప్పటికే గురువయ్య అలియాస్ ఆనంద్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు మృతుని భార్య పి. నాగలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి చౌరస్తాలో అంబేడ్కర్ పునర్నిర్మాణం పనులను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు శేకర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు టియో అన్న, గడ్డం ప్రసాద్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు.

## మహాశివరాత్రి వేడుకలకు ఆహ్వానం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్ల గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో 55వ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు, జాతర వేడుకలు అత్యంత వైభవపేతంగా నిర్వహించనున్నారు. శనివారం శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ సభ్యులు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ ని కలిసి ఆలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా విచ్చేయమని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## పుల్వామా అమరవీరులకు బీజేపీ నాయకుల ఘన నివాళి




అమీర్ పేట,మేజర్ న్యూస్: సనత్ నగర్ డివిజన్ బికెగూడాలోని జై భారతి హైస్కూల్ చౌరస్తాలో పుల్వామా దాడిలో ప్రాణాలర్పించిన భారతీయ వీర జవాన్లకు బీజేపీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆకుల మహేష్, బాల నరసింహ, సుధాకర్ ముదిరాజ్, రాజు, చంద్ర కుమార్, సుమన్ కుమార్, అనిల్ గౌడ్, మిథుల్, దయానంద్, రమేష్, నాగార్జున, ప్రవీణ్, శ్రవణ్, రవి, ఉపేందర్ తదితరులు పాల్గొని అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ రక్షణ కోసం ప్రాణాలను ఫణంగా పెట్టిన సైనికుల సేవలు మరువలేనివని, వారి ధైర్యసాహసాలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా నాయకులు అన్నారు.

# జంట నగరంలోని పలు ప్రాంతాల్లో అంగరంగ వైభవంగా" మాతృ-పితృ పూజ "కార్యక్రమం





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః ప్రముఖ అధ్యాత్మిక గురువు సంత్‌శ్రీ ఆసారాంజీ బాపూ దివ్య ప్రేరణతో శనివారం జంట నగరంతోపాటు శంషాబాద్‌లోని సంత్‌శ్రీ ఆసారాంజీ బాపూ ఆశ్రయంలోనేగాకుండా పలు విద్యా సంస్థల్లో,కళాశాలల్లో, హౌజింగ్ సోసైటీల్లో "మాతృ-పితృ పూజన్" దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు ప్రత్యేకంగా విద్యార్థిని,విద్యార్థులకు సంస్కారోకంఠ బీజారోపణ్‌ను బోధించారు. విదేశీ మాయలో విద్యార్థిని,విద్యార్థులు పడకుండా,భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు,సనాతన ధర్మంవైపు దృష్టిపెట్టాలని,తమను కన్న తల్లిదండ్రులను ఏమాత్రం మరువద్దని,ప్రతి నిత్యం అమ్మ,నాన్నల ఆశీర్వాదాలు తీసుకుని ఇంటినుంచి బయలుదేరాలని వారు బోధించారు. విద్యార్థులు పాశ్చాత్య నాగరికత మోజులోపడి యువత తమ బంగారు భవిష్యత్తును చేతులారా నాశనం చేసుకుంటారని,వారిలో తగిన ప్రేరణను నింపేందుకే ప్రతి ఏటా ఫిబ్రవరి,14వ తేదిన యావత్తు దేశ మంతటా సంత్‌శ్రీ ఆసారాంజీ బాపూ ఆశ్రమంద్వారా మాతృ-పితృ పూజ దివస్ కార్యక్రమాన్ని భారీ ఏత్తున నిర్వహించి,వారిని సనాతన ధర్మంవైపును తీసుకువచ్చేందుకు తమవంతు ప్రయత్నం చేస్తున్నట్లు వేదాంత సేవా సమితి ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులుకూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రత్యేకంగా తమ తల్లిదండ్రులను ప్రత్యేకంగా పూజించి,సాష్టాంగ నమస్కారాలుచేసి,తల్లిదండ్రులకు భక్తితో మంగళహారతులుఇచ్చి,అనంతరం తల్లిదండ్రులనుంచి ప్రత్యేకంగా ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల టీచర్లు, కళాశాల లెక్చరర్లు, విద్యార్థిని, విద్యార్థులు, చిన్నారులు,వేదాంత సేవా సమితి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# మెంటల్లీ ఫిజికల్ హ్యాండికాప్స్‌లకు నిత్యావసర వస్తువులను వితరణ చేసిన మిత్రా సేవా సమితి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః మిత్ర సేవా సమితి స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం దుండిగల్‌లోని పల్లవి ఆశ్రమంలో మెంటల్లీ ఫిజికల్లీ హ్యాండిక్యాప్స్ నిరుపేదలకు మానవతాధృక్పథంతో స్పందించి,వారికి నిత్యావసర వస్తువులను వితరణ చేశారు. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ సమాజంలో చిన్నచూపుకు గురిఅయి, అంగ వైకల్యం,మందబుద్ధితో బాధపడుతున్న నిరుపేదలను ఆదుకునేందుకు తమవంతు బాధ్యతగా చిన్నపాటి నిత్యావసర వస్తువులను అందించినందుకు తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.

# సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపరేషన్ రోప్ కార్యక్రమం




సిటీబ్యూరో, మేజర్ న్యూస్ఃసుల్తాన్‌బజార్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారుల రోడ్లపై అక్రమంగా వాహనాలను పార్కింగ్ చేసిన వాటిని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఇమా న్యుయేల్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా "ఆపరేషన్ రోప్"ను నిర్వహించి, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు కొనసాగిస్తున్న వాటిని తొలగించి,పాదచారులు సునాయాసంగా నడిచి వెళ్ళేవిధంగా తగిన అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కోఠిలోని డిఎంఈ చౌరస్తానుంచి ఛాదర్ ఘాట్ వరకు ఆపరేషన్ రోప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించిన,రోడ్లపైన వాహనాలను పార్కింగ్ చేస్తే,కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఇమ్మాన్యుయేల్ తెలిపారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని, ఫుట్‌పాత్‌లను అక్రమించవద్దని,రోడ్లపై అక్రమంగా వాహనాలను పార్కింగ్ చేస్తే,వాహనాలను సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# నేడు గుడిమల్కాపూర్‌లోని హార్మోని హౌజ్‌లో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరియా విద్యాలయ ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకలు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః మహా శివరాత్రి పండుగను పురస్కరించుకుని ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరియా విద్యాలయ ఆధ్వర్యంలో గుడిమల్కాపూర్ చౌరస్తాలోని హార్మోని హౌస్ కేంద్రంలో శనివారం,ఆదివారాల్లో సాయంత్రం5.00 గ ంటలనుంచి రాత్రి 8.00 గంటలవరకు "ద్వాదశ జ్యోతిర్లింగాల దివ్య దర్శనం" కార్యక్రమాన్ని పెద్ద ఏత్తున నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకురాలు మాధవి దిదీ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీమహాకాళేశ్వరుడు, శ్రీవైద్యనాథుడు, శ్రీరామేశ్వరుడు, శ్రీమల్లికార్జునుడు, శ్రీఓంకారేశ్వరుడు, శ్రీవిశ్వనాథుడు, శ్రీనాగేశ్వరుడు, శ్రీఘృష్ణిశ్వరుడు, శ్రీత్ర యం బకేశ్వరుడు, శ్రీకేదార్‌నాథుడు,శ్రీభీమ శంకరుడు, శ్రీసోమ నాథుడులకు సంబంధించి ప్రత్యేక జ్యోతిర్లింగాలను ప్రతిష్టించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా అధ్యాత్మిక చిత్ర ప్రదర్శన,శివరాత్రి అధ్యాత్మిక రహస్యలు,ఉచిత మెడిటేషన్ కార్యక్రమాలు ఉంటాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కేంద్ర సభ్యులందరు పాల్గొని ద్వాదశ జ్యోతిర్లింగాల దివ్య దర్శనం చేసుకోవాలని ఆమె తెలిపారు.

# లార్డ్స్ ఒలింపియాడ్‌లో 'సైబర్ క్రైమ్'పై అవగాహనా కార్యక్రమం

**మీర్ పేట్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ భద్రతపై దిశానిర్దేశం**

బాలాపూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14):బడంగ్‌పేట్‌లోని లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్లో 'సైబర్ క్రైమ్'పై అవగాహన పెంపొందించే కార్యక్రమాన్ని మీర్ పేట్ పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ పోలీస్ అధికారులు శ్రీనివాస రావు, సత్తయ్యలు హాజరై సైబర్ నేరాల రకాలు, వాటి ద్వారా జరుగుతున్న మోసాలు, వాటి నుంచి ఎలా జాగ్రత్త పడాలో విద్యార్థులకు సులభంగా, స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లార్డ్స్ ఛైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ...భావి భారత పౌరులను తీర్చిదిద్దాలంటే నేటి విద్యార్థుల్లో భవిష్యత్తుపట్ల సంపూర్ణ అవగాహన అవసరమన్నారు. సమాజంలో జరుగుతున్న నేరాల పట్ల ఆకర్షితులు కాకుండా జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా సైబర్ నేరాల విషయంలో అప్రమత్తత అత్యవసరమని సూచించారు. మొబైల్ వాడకాన్ని అవసరమైన మేరకే పరిమితం చేయాలని, తెలియని కాల్స్, లింక్స్, ఈ-మెయిల్స్‌కు స్పందించవద్దని హెచ్చరించారు. వైస్ ఛైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ఇలాంటి అవగాహనా కార్యక్రమాల ద్వారా విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే లార్డ్స్ లక్ష్యమని తెలిపారు. సైబర్ భద్రతపై సరైన జ్ఞానం కలిగి ఉండటం ఈ కాలంలో అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
సైబర్ భద్రతపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించిన ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా నిలిచిందినీ పేర్కొన్నారు.

# బడంగ్‌పేట్ 57వ డివిజన్ల సమస్యలపై కే ఎల్ ఆర్ పర్యటన

బాలాపూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14):మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ సర్కిల్ 16 (57)వ డివిజన్లలో నెలకొన్న స్థానిక సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కే ఎల్ ఆర్) శనివారం పర్యటించారు. ఉదయం 9 గంటల నుండి నాదర్‌గుల్లోని మాతృ దేవోభవ అనాథాశ్రమం, గ్రీన్ హోమ్ కాలనీతో పాటు పలు ప్రాంతాలను సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.

# ఫిబ్రవరి 14వాలెంటైన్స్ డే కాదు.... వీర జవాన్ల బ్లాక్ డే

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): ఫిబ్రవరి 14 వైలెంటైన్స్ డే కాదని, దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన వీర జవాన్ల త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ ఫిబ్రవరి 14న బ్లాక్ డే నిర్వహించాలని, అప్పుడే వారి త్యాగానికి నిజమైన గౌరవం దక్కుతుందని విశ్వహిందూ పరిషత్ లక్ష్మీగూడా ప్రఖండ వారు ఆరోపించారు. ఈ మేరకు శనివారం జిహెచ్‌ఎంసి జల్ పల్లి గ్రామంలో వాలెంటైన్స్ డేను వ్యతిరేకిస్తూ, వీర జవాన్ల వీర గతి పొందిన దినం బ్లాక్ డేగా జరుపుకోవాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్ లక్ష్మీగూడా ప్రఖండ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. హిందూ అమ్మాయిలు లవ్ జిహాద్ బారిన పడకుండా, ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే జరుపుకోకుండా ఉండాలని కోరారు. అదే రోజున 2019 ఫిబ్రవరి 14న దేశాన్ని రక్షించే వీర జవాన్లు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ఫిబ్రవరి 14 అంటే వాలెంటైన్స్ డే కాదని వీర జవాన్ల మృతిని స్మరించుకుంటూ బ్లాక్ డేగా గుర్తించాలని డిమాండ్ చేశారు.